# ప్రబంధ యుగం లేదా రాయల యుగం

85. ఏ కాలాన్ని ప్రబంధ యుగంగా పరిగణిస్తారు?

జ. **(16వ శతాబ్ది)**

86. ప్రబంధమంటే?

జ. **('ప్రబధ్యతే ఇతిప్రబంధమ్' ప్రకృష్టమైన రచనాబంధం కలది ప్రబంధం)**

87. తెలుగులో తొలి ప్రబంధం?

జ. **(పెద్దన - మనుచరిత్ర)**

88. మనుచరిత్రకు మరో పేరు?

జ. **(స్వారోచిష మనుసంభవం)**

89. మనుచరిత్ర ఇతివృత్తానికి మూలం?

జ. **(మార్కండేయ పురాణంలో వరూధినీ ప్రవరుల కథ)**

90. ఆంధ్ర కవితా పితామహుడు?

జ. **(అల్లసాని పెద్దన)**

91. పారిజాతాపహరణ కర్త?

జ. **(నంది తిమ్మన)**

92. అష్టదిగ్గజ కవుల్లో అరణపు కవి?

జ. **(నంది తిమ్మన)**

93. శ్లేషప్రధానమైన ప్రబంధం?

జ. **(రామరాజ భూషణుని వసుచరిత్ర)**

94. ఎ) కళాపూర్ణోదయ కర్త?

జ. **(పింగళి సూరన)**

బి) కాళహస్తీశ్వర శతక కర్త?

జ. **(ధూర్జటి)**

95. తెలుగులో తొలి వ్యర్థికావ్యం?

జ. **(రాఘవ పాండవీయం - పింగళి సూరన)**

96. శ్రీకృష్ణ దేవరాయలు రాసిన ప్రసిద్ధ ప్రబంధం?

జ. **(ఆముక్త మాల్యద)**

97. శ్రీకృష్ణ దేవరాయల వారి బిరుదులు?

జ. **(ఆంధ్రభోజుడు, సాహితీ సమరాంగణా సార్వభౌముడు)**

98. రాయలవారు సాహితీ గోష్ఠ నిర్వహించే భవనం?

జ. **(భువన విజయం)**

99. రాయలవారు నివసించే భవనం?

జ. **(మలయకూటం)**

100. పాండురంగ మహాత్మ్యం కర్త?

జ. **(తెనాలి రామకృష్ణుడు)**

101. 'వికటకవి' బిరుదున్న కవి?

జ. **(తెనాలి రామకృష్ణుడు)**

102. కవికర్ణ రసాయనకర్త?

జ. **(సంకుసాల నృసింహకవి)**

103. రాధామాధవ కవిగా ప్రసిద్ధుడు?

జ. **(చింతలపూడి యెల్లనార్యుడు)**

104. రాజశేఖర చరిత్ర ప్రబంధకర్త?

జ. **(మాదయగారి మల్లన)**

105. రామాభ్యుదయం కర్త?

జ. **(అయ్యలరాజు రామభద్రుడు)**

106. తెలుగులో తొలి యక్షగానం?

జ. **(సుగ్రీవ విజయం - కందుకూరి రుద్రకవి)**

107. యక్షగానమంటే?

జ. **(సంగీత సాహిత్య నాట్య విలసితమైన ఆంధ్రతాముద్ర గల స్వతంత్ర ప్రక్రియ)**

108. ఏ కాలాన్ని నాయక రాజుల యుగంగా పరిగణిస్తారు?

జ. **(18వ శతాబ్ది)**

109. వాల్మీకి చరిత్ర గ్రంథకర్త?

జ. **(రఘునాధ నాయకుడు)**

110. రఘునాధాభ్యుదయకర్త?

జ. **(విజయరాఘవ నాయకుడు)**

111. రంగాజమ్మ ఎవరి ఆస్థాన కవయిత్రి?

జ. **(విజయ రాఘవ నాయకుడు)**

112. రాధికాస్వాంతనం రచయిత్రి?

జ. **(ముద్దుపళని)**

113. విజయ విలాసం గ్రంథకర్త?

జ. **(చేమకూరి వేంకట కవి)**

114. అహల్యా సంక్రందనం గ్రంథకర్త?

జ. **(సముఖం వేంకట కృష్ణుడు)**

115. తెలుగు సాహిత్యంలో నిషిద్ధ కావ్యాలు?

జ. **(రాధికా స్వాంతనం, అహల్యా సంక్రదనం)**

116. నాయక రాజుల కాలానికి మరోపేరు?

జ. **(దక్షిణాంధ్ర యుగం)**

117. దక్షిణాంధ్ర యుగాన్ని విమర్శకులు ఏమన్నారు?

జ. **(క్షీణయుగం)**

118. కేయూరబాహు చరిత్రకర్త

జ. **(మంచన)**

## ఆధునిక యుగం: (19, 20 శతాబ్దాలు)

ఆధునిక యుగంలో జాతీయోద్యమం ప్రజలను ఎక్కువగా ప్రభావితం చేసింది. స్వాతంత్ర్య కాంక్షతో ప్రారంభమైన జాతీయోద్యమంలో సంస్కరణోద్యమం, గ్రంథాలయోద్యమం, అక్షరాస్యతా ఉద్యమం మొదలైనవి భాగాలయ్యాయి. ఈ ఉద్యమాల ప్రభావం రచయితల ఆలోచన విధానాల్లో మార్పు తెచ్చింది. కందుకూరి వీరేశలింగం సంస్కరణోద్యమాలకు స్పందించి రచనలు చేశాడు. వితంతు వివాహాల నిర్వహణ, స్త్రీవిద్య మొదలైన సంస్కరణలతో తెలుగు జాతి వైతాళికుడయ్యాడు. తెలుగు సాహిత్యంలో నవల, జీవిత చరిత్ర, స్వీయ చరిత్ర, ఆంధ్రకవుల చరిత్ర, ప్రహసనం వంటి ప్రక్రియలకు శ్రీకారం చుట్టాడు.

1. తెలుగులో తొలి నవలగా దేనిని గుర్తించారు?

జ. **(కందుకూరి వీరేశలింగం – రాజశేఖర చరిత్ర 1878)**

2. రాజశేఖర చరిత్రకు మరోపేరు?

జ. **(వివేక చంద్రిక)**

3. గద్యతిక్కన బిరుదున్న కవి?

జ. **(కందుకూరి వీరేశలింగం)**

4. తెలుగులో నవల ఏ ప్రభావంతో వచ్చింది?

జ. **(పాశ్చాత్యుల NOVEL)**

5. వీరేశలింగం గారు రాసిన వ్యంగ్య రచన?

జ. **(సత్యరాజా పూర్వదేశ యాత్రలు)**

6. తెలుగులో అష్టావధాన శతావధాన ప్రక్రియలకు రూపకల్పన చేసిన కవులు?

**జ. (తిరుపతి వేంకట కవులు)**

7. పాండవోద్యోగ నాటక కర్తలు?

**జ. (తిరుపతి వేంకట కవులు)**

8. తిరుపతి వేంకట కవుల పూర్తి పేర్లు?

**జ. (దివాకర్ల తిరుపతి శాస్త్రి, చెళ్లపిళ్ల వేంకట శాస్త్రి)**

9. ఆధునిక కవిత్వంలో ప్రసిద్ధులైన జంటకవులు?

**జ. (తిరుపతి వేంకట కవులు)**

10. వ్యావహారిక భాషా ఉద్యమ నిర్మాత?

**జ. (గిడుగు రామ్మూర్తి పంతులు)**

11. తెలుగులో తొలి నాటకం?

**జ. (మంజరీ మధుకరీయం 1866 – కోరాడ రామచంద్ర శాస్త్రి)**

12. సామాజిక స్పృహతో కన్యాశుల్క నాటకం రాసిన రచయిత?

**జ. (గురజాడ అప్పారావు)**

13. ముత్యాల సరాలు గేయ ఛందస్సుకు రూపకల్పన చేసిన కవి?

**జ. (గురజాడ అప్పారావు)**

14. గురజాడ ప్రసిద్ధ గేయ ఖండికలు?

**జ. (దేశభక్తి, పూర్ణమ్మ)**

15. తెలుగులో తొలి కథానిక రచయిత?

**జ. (గురజాడ అప్పారావు – దిద్దుబాటు)**

16. ఆధునిక యుగకర్తగా విమర్శకులు పేర్కొన్న రచయిత?

**జ. (గురజాడ అప్పారావు)**

17. తృణకంకణం ఖండకావ్య రచయిత?

**జ. (రాయప్రోలు సుబ్బారావు)**

18. ‘ఏ దేశమేగినా ఎందుకాలిడినా’ దేశభక్త ఖండిక రచయిత?

**జ. (రాయప్రోలు)**

19. భావకవితా ఉద్యమ నాయకుడిగా ప్రసిద్ధమైన కవి?

**జ. (దేవులపల్లి కృష్ణశాస్త్రి)**

20. దేవులపల్లి ప్రసిద్ధమైన రచనలు?

**జ. (కృష్ణపక్షం, ఊర్వశి, ప్రవాసము)**

21. తెలుగులో తొలి జ్ఞానపీఠ గ్రహీత?

**జ. (కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ – శ్రీమద్రామాయణ కల్పవృక్షం)**

22. వేయి పడగలు నవలా రచయిత?

జ. **(విశ్వనాథ సత్యనారాయణ)**

23. ఆంధ్రమిల్టన్ బిరుదున్న కవి?

జ. **(చిలకమర్తి లక్ష్మీనరసింహం)**

24. చిలకమర్తి ప్రసిద్ధమైన రచనలు?

జ. **(గణపతి (నవల), గయోపాఖ్యానం (నాటకం))**

25. ముసలమ్మ మరణం కావ్య రచయిత?

జ. **(కట్టమంచి రామలింగారెడ్డి)**

26. తెలుగులో తొలివిమర్శ గ్రంథం?

జ. **(కవిత్వ తత్త్వ విచారం – కట్టమంచి రామలింగారెడ్డి)**

27. అభ్యుదయ కవితా యుగకర్త?

జ. **(శ్రీశ్రీ)**

28. శ్రీశ్రీ పూర్తిపేరు?

జ. **(శ్రీరంగం శ్రీనివాసరావు)**

29. శ్రీశ్రీ రాసిన ప్రసిద్ధ అభ్యుదయ ఖండకావ్యం?

జ. **(మహాప్రస్థానం)**

30. విప్లవ కవిగా మారిన శ్రీశ్రీ రాసిన ప్రసిద్ధ ఖండకావ్యం?

జ. **(మరో ప్రస్థానం)**

31. నయాగరా కవితా సంపుటి కర్తలు?

జ. **(పిబ్బారి సుబ్రహ్మణ్యం, కుందుర్తి ఆంజనేయులు, బెల్లంకొండ రామదాసు)**

32. మహాంధ్రోదయ కావ్యకర్త?

జ. **(దాశరథి)**

33. 'నా తెలంగాణ కోటి రతనాల వీణ'గా కీర్తించిన కవి?

జ. **(దాశరథి)**

34. తెలుగులో రెండవ జ్ఞానపీఠ బహుమతి గ్రహీత?

జ. **(డా॥ సి. నారాయణ రెడ్డి – విశ్వంభర)**

35. స్వేచ్ఛ నవలా రచయిత్రి?

జ. **(ఓల్గా)**

36. పంచమవేదం దళిత కవితా సంపుటి కర్త?

జ. **(సతీష్ చందర్)**

37. నల్లద్రాక్ష పందిరి గ్రంథకర్త?

జ. **(డా॥ ఎండ్లూరి సుధాకర్)**

38. 'నీలి మేఘాలు' కవితా సంపుటి ఏ ఉద్యమానికి సంబంధించింది?

జ. **(స్త్రీవాద కవితా ఉద్యమం)**

39. నగరంలో వాన? **కుందుర్తి వచనా కవితా సంపుటి.**

కుందుర్తి వచనా కవితా సంపుటి

40. అమృతం కురిసిన రాత్రి?

జ. **(దేవరకొండ బాలగంగాధర తిలక్)**

41. ఆంధ్రనాటక రంగ చరిత్ర రచయిత?

జ. **మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి**

42. 'బుడుగు' రచయిత?

జ. **(ముళ్లపూడి వేంకట రమణ)**

43. 'గౌతమీ కోకిల' బిరుదున్న కవి?

జ. **(వేదుల సత్యనారాయణ శాస్త్రి)**

44. 'దీపావళి' కవితా సంపుటి కర్త?

జ. **(వేదుల సత్యనారాయణ శాస్త్రి)**

45. 'ఎచ్చరక' కథా సంపుటి రచయిత?

జ. **(బోయ జంగయ్య)**

46. 'జాతర' నవలా రచయిత?

జ. **(బోయ జంగయ్య)**

47. 'కాంతం' కథలు రచయిత?

జ. **(మునిమాణిక్యం నరసింహారావు)**

48. 'సాక్షి' వ్యాస సంపుటి రచయిత?

జ. **(పానుగంటి లక్ష్మీనరసింహరావు)**

49. 'రసోల్లాసంచిక కర్మ' గ్రంథ రచయిత?

జ. **(ఆచార్య జి.వి. సుబ్రహ్మణ్యం)**

50. ద్రౌపది నవలా రచయిత?

జ. **(పద్మశ్రీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్)**

## సాహిత్య ప్రక్రియలు: స్థూలంగా

**1. పద్య ప్రక్రియలు,**

**2. గద్య ప్రక్రియలుగా వర్గీకరించి పరిశీలించవచ్చు.**

## పద్య ప్రక్రియలు

1. **ఇతిహాసం:** 'ఇతిహా అస్మిన్ అస్తీతి ఇతిహాసః' ఈ విధంగా జరిగిందని తెలిపేది ఇతిహాసం దేవాసురుల యుద్ధం, కర్మఫలానుభవం గురించి చెప్పేది ఇతిహాసం. ఉదాహరణ రామాయణ, మహాభారతాదులు.

2. **పురాణం:**

   'పురానమపి పురాణమ్': ప్రాచీనమైనా కొత్తగా అనిపించే కథనం పురాణం. సర్గం – ప్రతిసర్గం – వంశం – మన్వంతరం – వంశానుచరితం వంటి పంచలక్షణాలతో కూడింది. ఉదా।। పోతన భాగవతం.

3. **కావ్యం:**

   'కవిఃకర్మమ్ కావ్యమ్' – కవిచేత చేయబడింది కావ్యం. అలంకారికులు విభిన్న నిర్వచనాలు చెప్పారు. ''రమణీర్ధ ప్రతిపాదక శబ్దః కావ్యమ్'' (జగన్నాధ పండిత రాయలు) – రమణీయమైన అర్థాన్ని ప్రతిపాదించే శబ్ద సముదాయమే కావ్యమనే అర్థం ఆమోదయోగ్యం. ప్రాచీన సాహిత్యంలో శ్రీనాథుని కాశీ ఖండం – భీమఖండం – హరవిలాసం వంటివి కావ్యాలు.

4. **ప్రబంధం:**

   ''ప్రబధ్యతే ఇతిప్రబంధః'' – ప్రకృష్టమైన రచనాబంధం కలది ప్రబంధం. ప్రబంధం కావ్యం సమానార్థకాలుగా కొందరు కవులు ప్రయోగించారు. సూక్ష్మదృష్టితో పరిశీలిస్తే స్వల్ప భేదం ఉంది. **ఉదా.** ప్రబంధ యుగంలో వచ్చిన అష్టదిగ్గజ కవులు రచనలన్నీ ప్రబంధాలే మనుచరిత్ర, వసుచరిత్ర, కళా పూర్ణోదయం మొదలైనవి.

5. **'శతకం'** శత సంఖ్యాధిక పద్య సంఖ్యగలది శతకం. 101,108,116 పద్యాల సంఖ్యానియమం కలది శతకం. పద్యం చివర పదనియమం లేదా పాదనియమం విధిగా మకుటంగా ఉంటుంది. తెలుగు సాహిత్యంలో శతకాలు అసంఖ్యాకంగా ఉన్నాయి. సుమతీ! భాస్కరా! వంటివి పద మకుటంతో ఉన్న శతకాలు. విశ్వదాభిరామ వినురవేమ! వంటివి పాదమకుటం గల శతకాలు.

6. **ఉదాహరణ కావ్యం**

   దేశీయ పద్ధతికి చెందిన లఘుకావ్యం. ఇందులో మార్గ దేశీయ పద్ధతులు రెండింటి సమ్మేళన ప్రక్రియ. ఎనిమిది విభక్తుల్లో ఒక్కోవిభక్తికి దేశీయ పద్ధతికి చెందిన ఒక ప్రణాళిక, ఒక ఉత్కళిక ఉంటాయి. మార్గ పద్ధతికి చెందిన ఒక వృత్తపద్యం ఉంటుంది. సార్వవిభక్తికంగా ఒక పద్యం ఉంటుంది. తెలుగులో ఉదాహరణ ప్రక్రియకు ఆద్యుడు పాల్కురికి సోమన. అతడి బసవోదాహరణం తొలి ఉదాహరణ కావ్యం. ఆధునికుల్లో విశ్వనాధ సత్యనారాయణ గారి గోపాలోదాహరణం, నాగేశ్వరోదాహరణం ప్రసిద్ధాలు.

7. **యక్షగానం**

తెలుగు సాహిత్యంలో ఆంధ్రతా ముద్ర గల స్వతంత్రప్రక్రియ యక్షగానం, సంగీత సాహిత్య, నాట్యకళల త్రివేణీ సంగమం.

యక్షగానమంటే 'యక్షుల పాట' అని అర్థం. పాల్కురికి సోమన పండితారాధ్య చరిత్రలో యక్షగాన ప్రస్తావన ఉంది. తెలుగులో తొలి యక్షగానం కందుకూరి రుద్ర కవి రాసిన 'సుగ్రీవ విజయం'.

8. **జానపద సాహిత్యం.**

జానపదమంటే పల్లెప్రాంతం. పల్లెప్రాంతాల్లో నిరక్షరాస్యులైన జనపదులు పనిపాటల్లో, తీరక సమయాల్లో ఉత్సాహంతో పాడుకొనే పాటలు జానపద సాహిత్యం. ఇది మౌఖికరూపంలో ఉండే గేయ సాహిత్యం. పురాతన కాలంనుండి శిష్ట సాహిత్యం కన్నా ముందుగా జానపద సాహిత్యం ఉంది. నేడు జానపద సాహిత్యం బాగా అభివృద్ధి చెందింది. ఊర్మిళాదేవి నిద్ర, లక్ష్మణ దేవరనవ్వు, కాశీమజిలీ కథలు మొదలైనవి. జానపద సాహిత్యానికి సంబంధించినవే.

## గద్య ప్రక్రియలు.

పాశ్చాత్య సాహిత్య ప్రభావంతో గద్య ప్రక్రియలు విశేషంగా వచ్చాయి. ఆధునిక యుగమంతా గద్య ప్రక్రియల మయం.

1. **నవల**

పాశ్చాత్య సాహిత్య ప్రభావంతో తెలుగు సాహిత్యంలో ప్రవేశించి విస్తారంగా అభివృద్ధి చెందిన ప్రక్రియ. తెలుగులో కందుకూరి వీరేశలింగం గారి రాజశేఖర చరిత్రకు (1878) పీఠిక రాస్తూ కాశీభొట్ల బ్రహ్మయ్య శాస్త్రి 'నవల' అనే నామకరణం చేశారు. నరహరిశెట్టి గోపాలక్రిష్ణమ శెట్టి రాసిన శ్రీరంగ రాజచరిత్ర (1872) కన్నా రాజశేఖర చరిత్ర ముందుగా అచ్చయినందున విమర్శకులు దీనినే తొలి నవలగా గుర్తించారు.

2. **కథానిక**

పాశ్చాత్య సాహిత్య ప్రభావంతో తెలుగులో ప్రవేశించి గొప్పగా అభివృద్ధి చెందిన ప్రక్రియ కథానిక. ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి తొలిసారిగా చిన్నకథకు ''కథానిక'' అని నామకరణం చేశారు. తెలుగులో గురజాడ అప్పారావు రాసిన 'దిద్దుబాటు' తొలి కథానిక.

3. **నాటకం**

తెలుగులో నాటక ప్రక్రియ చాల ఆలస్యంగా వచ్చింది. వచన రచన పట్ల నిరాదరణే దీనికి కారణం. తెలుగులో తొలి నాటకం కోదాడ రామచంద్రశాస్త్రి రాసిన 'మంజరీ మధుకరీయం' (1866) గురజాడ వారి కన్యాశుల్కం తొలి సాంఘిక నాటకం.

4. **నాటిక.**

నాటకం కంటే పరిమాణంలో చిన్నది. దీనికి సమానార్థకాలుగా 'ఏకాంక' పదాన్ని వాడుతున్నారు.

తెలుగులో పి.వి.రాజమన్నారు రాసిన 'తప్పెవరిది?' తొలి నాటికగా విమర్శకులు గుర్తించారు.

5. **వ్యాసం**

ఆంగ్లంలో ''ఎస్సే''అనే పదానికి సమానార్థకం 'వ్యాసం'. వ్యాసం అంటే 'విస్తరించు' 'విశేషంగా గ్రహించు' అనే అర్థాలున్నాయి. వ్యాసానికి ప్రధానంగా 1. ప్రారంభం 2. విషయ వివరణ 3. ముగింపు మూడు ముఖ్యాంశాలుంటాయి. తెలుగులో తొలివ్యాస సంకలనంగా సాహినేని ముద్దు నరసింహ నాయుడు రాసిన 'హిత సూచని'గా విమర్శకులు గుర్తించారు.

6. **యాత్రా చరిత్ర**

యాత్రకు వెళ్లిన వ్యక్తి తన అనుభవాలను, పర్యాటక ప్రదేశంలో విశేషాలను మనోహరంగా వర్ణించి రాయడం 'యాత్రా చరిత్ర' తెలుగులో తొలి యాత్రా చరిత్రగా ఏనుగుల వీర స్వామయ్య కాశీ యాత్ర చరిత్రను విమర్శకులు పేర్కొన్నారు. ఆధునికులు చాలా మంది తమ పర్యటన అనుభవాలను ఆసక్తి కరంగా యాత్రా చరిత్రలుగా రాసుకొన్నారు. నాయని కృష్ణకుమారి 'కాశ్మీర దీప కళిక' వంటివి ముఖ్యమైనవి.

7. **జీవిత చరిత్ర**

పాశ్చాత్య సాహిత్య ప్రభావంతో తెలుగులో వచ్చిన ప్రక్రియల్లో జీవిత చరిత్ర ఒకటి. జాతిని సాంఘికంగా లేదా ఆర్థికంగా, రాజకీయంగా ప్రభావితం చేసిన వ్యక్తి చరిత్ర పరితలకు ఆరాధ్య గ్రంథమవుతుంది. నెహ్రూ జీవిత చరిత్ర, గాంధీ జీవిత చరిత్ర, ఆంధ్రకేసరి జీవిత చరిత్రలు ప్రసిద్ధమైనవి.

8. **స్వీయ చరిత్ర**

పాశ్చాత్య సాహిత్య ప్రభావంతో వచ్చిన ప్రక్రియల్లో స్వీయ చరిత్ర ఒకటి మహోన్నతుడైన వ్యక్తి ఆత్మ విశ్వాసంతో తన అనుభవాలను జ్ఞాపకాలను రాసుకోవడం స్వీయ చరిత్ర. స్వీయ చరిత్రకారుడు అతిశయోక్తుల జోలికి వెళ్లకుండా సహజమైన సంఘటనలు చిత్రిస్తే అది పాఠకుల ఆదరణ పొందుతుంది. తెలుగులో తొలి స్వీయచరిత్ర కారుడు కందుకూరి వీరేశలింగం. ఆయన తరువాత ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు, చిలకమర్తి మొదలైనవారు తమ స్వీయచరిత్రలు రాసుకొన్నారు. స్వీయచరిత్రకు మరోపేరు ఆత్మకథ.

9. **విమర్శ**

ఒక వ్యక్తి రచనలో మంచి చెడులను విభేదించి చెప్పేదే విమర్శ. పాశ్చాత్య సాహిత్య ప్రభావంతో తెలుగులో 'విమర్శ' వచ్చింది. తొలి విమర్శ గ్రంథం కట్టమంచి రామలింగా రెడ్డి గారి 'కవిత్వ తత్త్వ విచారం'గా విమర్శకులు గుర్తించారు. విశ్వవిద్యాలయ పరిశోధనలన్నీ విమర్శ గ్రంథాలు. ప్రస్తుతం విమర్శ 'విస్తృంగా' వ్యాప్తి చెందింది.

10. **వచన కవిత్వం**

ఛందస్సు, గణాలతో సంబంధం లేని భావుకతతో కూడిన కవిత్వం వచన కవిత్వం. ఆధునిక

యుగంలో ఎక్కువగా వస్తున్నది వచన కవిత్వం. వచన కవితాపితామహుడు కుందుర్తి ఆంజనేయులు

## ప్రాక్టీస్ బిట్స్

1. **కవుల ప్రాధాన్యాన్ని అనుసరించి యుగ విభజన చేసిన సాహిత్య చరిత్ర కారుడు?**

   ఎ) ఆరుద్ర బి) ఆచార్య పింగళి లక్ష్మీకాంతం

   సి) డా॥ దివాకర్ల వేంకటావధాని డి) డా॥ జి. నాగయ్య

2. **తెలుగులో తొలి గద్య శాసనం?**

   ఎ) అమరావతి శాసనం బి) అద్దంకి శాసనం

   సి) ఎర్ర గుడిపాడు శాసనం డి) బెజవాడ శాసనం

3. **నన్నయ రాసిన వ్యాకరణ గ్రంథం?**

   ఎ) బాల వ్యాకరణం బి) అప్ప కవీయం సి) సులక్షణ సారం డి) ఆంధ్ర శబ్ద చింతామణి

4. **తెలుగులో తొలి పద్య శాసనం?**

   ఎ) అద్దంకి పండ రంగని శాసనం బి)సాతులూరు శాసనం

   సి) గూడూరు శాసనం డి)కందుకూరు శాసనం

5. **నన్నయకు భారతాంధ్రీకరణలో సహకరించిన లేఖకుడు?**

   ఎ) గణపతి బి) నారాయణ భట్టు సి) బేతన భట్టు డి) గురునాధుడు

6. **తిక్కన మనుమ సిద్ధికి అంకితమిచ్చిన కావ్యం?**

   ఎ) భారతం బి) కృష్ణ శతకం సి) నిర్వచనోత్తర రామాయణం డి) విజయ సేనం

7. **మహ భారతానికున్న మరో పేరు?**

   ఎ) జయ బి) పురాణం సి) మత గ్రంథం డి) మహకావ్యం

8. **శివకవిత్రయంగా ప్రసిద్ధులు?**

   ఎ) నన్నయ - పాల్కురికి సోమన - నన్నెబోడుడు

   బి) తిక్కన - ఎఱ్ఱన - మల్లిఖార్జున పండితుడు

   సి) నన్నయ - తిక్కన - పాల్కురికి

   డి)నన్నెబోడుడు - పాల్కురికి - మల్లిఖార్జున పండితుడు

9. **మార్గదేశ కవితలను తొలిసారిగా ప్రయోగించిన కవి?**

   ఎ) నన్నయ బి) నన్నె బోడుడు సి) తిక్కన డి) పాల్కురికి

10. **తెలుగులో తొలి శతకం?**

    ఎ) సర్వేశ్వర శతకం బి) సుమతీ శతకం సి) వృషాధిప శతకం డి) భాస్కర శతకం

11. తిక్కన భారతాన్ని ఎవరికి అంకితమిచ్చాడు?

ఎ) మనుమసిద్ధి బి) కాకతీయ గణపతి దేవుడు

సి) భాస్కర మంత్రి డి) హరిహర నాథుడు

12. కేయూరబాహూ చరిత్ర కర్త?

ఎ) మారన బి) మంచన సి) కేతన డి) తిక్కన

13. తెలుగులో తొలి క్షేత్ర మహత్య కావ్యం

ఎ) భీమేశ్వర పురాణం బి) కాశీఖండం సి) నృసింహ పురాణం డి) హరివంశం

14. సూక్తి వైచిత్రి ఎవరి కవితా గుణం?

ఎ) నన్నయ బి) తిక్కన సి) పాల్కురికి డి) ఎర్రన

15. సంవిధాన చక్రవర్తి బిరుదున్న కవి

ఎ) నన్నె బోడుడు బి) నాచన సోమన సి) తిక్కన డి) పాల్కురికి

16. తెలుగులో తొలి ద్విపద రామాయణం?

ఎ) మొల్ల రామాయణం బి) భాస్కర రామాయణం

సి) రంగనాథ రామాయణం డి) ఉత్తర రామాయణం

17. శ్రీనాథుని గ్రంథాల్లో వీరగాధా కావ్యం?

ఎ) హరవిలాసం బి) కాశీఖండం సి) శివరాత్రి మహాత్యం డి) పలనాటి వీరచరిత్ర

18. శ్రీనాథుని గ్రంథాల్లో వీధిరూపకం?

ఎ) క్రీడాభిరామం బి) భీమేశ్వర పురాణం సి) శృంగార నైషధం డి) శాలివాహన సప్తశతి

19. పోతన భాగవతంలో ప్రసిద్ధమైన స్కంధం?

ఎ) సప్తమ స్కంధం బి) దశమ స్కంధం సి) పంచమ స్కంధం డి) ద్వాదశ స్కంధం

20. 'వాణి నా రాణి' అని సగర్వంగా పలికిన కవి?

ఎ) శ్రీనాథుడు బి) పోతన సి) పిల్లలమర్రి పినవీరభద్రుడు డి) అనంతామాత్యుడు

21. పోతన రాసిన దండకం?

ఎ) భోగినీ దండకం బి) లక్ష్మీస్తోత్రం సి) శివ దండకం డి) హరి దండకం

22. భోజరాజీయ గ్రంథకర్త?

ఎ) పిల్లలమర్రి పినవీరభద్రుడు బి) పోతన సి) నంది మల్లయ డి) అనంతామాత్యుడు

23. ''గోవ్యాఘ్ర సంవాదం'' కథ ఏ కావ్యంలోనిది?

ఎ) జైమినీ భారతం బి) భోజరాజీయం సి) దశకుమార చరిత్ర డి) కేయూరబాహు చరిత్ర

24. హరిశ్చంద్రోపాఖ్యాన కర్త?

ఎ) మారన బి) గౌరన సి) జక్కన డి) బయ్యన

25. 'బ్రహ్మమొక్కటే పరబ్రహ్మమొక్కటే' సంకీర్తన రచయిత?

ఎ) అన్నమయ్య   బి) త్యాగయ్య   సి) క్షేత్రయ్య   డి) పురంగరదాసు

26. **పదకవితా పితామహుడు బిరుదున్న కవి?**

ఎ) తాళ్లపాక పెద తిరుమలాచార్యులు   బి) అన్నమాచార్యులు
సి) చిన తిరుమలాచార్యులు   డి) క్షేత్రయ్య

27. **తాళ్లపాక తిమ్మక్క సుభద్రా కళ్యాణం ఏ కోవకు చెందింది?**

ఎ) పద్యకావ్యం   బి) చంపూ కావ్యం   సి) ద్విపద కావ్యం   డి) గేయ కావ్యం

## ప్రబంధ యుగం (లేదా) రాయల యుగం

28. **ప్రబంధ యుగంగా ఏ కాలాన్ని పరిగణిస్తారు?**

ఎ) క్రీ.శ. 11వ శతాబ్ది   బి) క్రీ.శ. 16వ శతాబ్ది
సి) క్రీ.శ. 12వ శతాబ్ది   డి) క్రీ.శ. 13వ శతాబ్ది

29. **మనుచరిత్ర ప్రబంధ కర్త?**

ఎ) మారన   బి) తిమ్మన   సి) పెద్దన   డి) సూరన

30. **అష్టదిగ్గజ కవుల్లో అరణపు కవి ఎవరు?**

ఎ) నంది తిమ్మన   బి) తెనాలి రామకృష్ణుడు   సి) పెద్దన   డి) పింగళి సూరన

31. **కళాపూర్ణోదయ కర్త?**

ఎ) మాదయగారి మల్లన   బి) పింగళి సూరన   సి) అయ్యలరాజు రామభద్రుడు   డి) ధూర్జటి

32. **కాళహస్తీశ్వర శతక కర్త?**

ఎ) కంచర్ల గోపన్న   బి) బద్దెన   సి) ధూర్జటి   డి) వేమన

33. **దేశభాషలందు తెలుగు లెస్స కింది ప్రబంధాల్లో దేనిలోది?**

ఎ) మనుచరిత్ర   బి) ఆముక్తమాల్యద
సి) పాండురంగ మహాత్మ్యం   డి) పారిజాతాపహరణం

34. **తెలుగులో తొలి యక్షగానం "సుగ్రీవ విజయం" కర్త?**

ఎ) పాల్కురికి సోమన   బి) శ్రీనాథుడు   సి) కందుకూరి రుద్రకవి   డి) అనంతామాత్యుడు

35. **వాల్మీకి చరిత్ర గ్రంథకర్త?**

ఎ) రఘునాథ నాయకుడు   బి) విజయ రాఘవ నాయకుడు
సి) చేమకూర వేంకట కవి   డి) సముఖం వేంకటకృష్ణుడు

36. **రాధికా స్వాంతనం రచయిత్రి?**

ఎ) రంగాజమ్మ   బి) ముద్దు పళని   సి) గంగా దేవి   డి) రామభద్రాంబ

37. **కిందివాటిలో నిషిద్ధ కావ్యం?**

ఎ) విజయ విలాసం   బి) వాల్మీకి చరిత్ర   సి) రాధికా స్వాంతనం   డి) రఘునాధాభ్యుదయం

38. విమర్శకులు ఏ యుగాన్ని క్షీణయుగమన్నారు?

ఎ) ప్రబంధ యుగం బి) దక్షిణాంధ్ర యుగం సి) శివకవి యుగం డి) కవిత్రయ యుగం

39. తెలుగులో తొలి నవల?

ఎ) రాజశేఖర చరిత్ర బి) గణపతి సి) రామచంద్ర విజయం డి) శ్రీరంగ రాజచరిత్ర

40. వీరేశలింగం రాసిన వ్యంగ్య రచన?

ఎ) ఆంధ్రకవుల చరిత్ర బి) రాజశేఖర చరిత్ర

సి) సత్యరాజా పూర్వదేశ యాత్రలు డి) చంద్రమతి చరిత్ర

41. తెలుగులో తొలినాటకం మంజరీ మధుకరీయం రచయిత?

ఎ) కందుకూరి వీరేశలింగం బి) కోదాడ రామచంద్ర శాస్త్రి

సి) తిరుపతి వేంకట కవులు డి) చిలకమర్తి

42. ఆధునిక కవుల్లో ప్రసిద్ధులైన జంట కవులు?

ఎ) తిరుపతి వేంకట కవులు బి) కొప్పరపు సోదర కవులు

సి) పింగళి కాటూరి కవులు డి) సత్యాంజనేయులు

43. తెలుగులో తొలి జ్ఞానపీఠ బహుమతి గ్రహీత?

ఎ) గుఱ్ఱం జాషువా బి) కవిసామ్రాట్ విశ్వనాథ

సి) చెళ్లపిళ్ల వేంకట కవి డి) డా।। సి. నారాయణ రెడ్డి

44. వ్యావహారిక భాషా ఉద్యమ నిర్మాత?

ఎ) కందుకూరి బి) గురజాడ సి) గిడుగు రామమూర్తి డి) చిన్నయసూరి

45. కన్యాశుల్కం నాటక రచయిత?

ఎ) కందుకూరి బి) గురజాడ సి) చిలకమర్తి డి) కొక్కొండ వేంకటరత్నం

46. గద్యతిక్కన బిరుదున్న కవి?

ఎ) గురజాడ బి) కందుకూరి వీరేశలింగం సి) చిన్నయసూరి డి) చిలకమర్తి

47. తెలుగులో తొలి కథానిక రచయిత?

ఎ) వీరేశలింగం బి) ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి సి) గురజాడ డి) రామప్రోలు

48. ఆంధ్ర మిల్టన్ బిరుదున్న కవి?

ఎ) పానుగంటి బి) చిలకమర్తి సి) రాయప్రోలు డి) వావిలాల వాసుదేవ శాస్త్రి

49. ముసలమ్మ మరణం కావ్య రచయిత?

ఎ) చెళ్లపిళ్ల వేంకట కవి బి) విశ్వనాథ సి) కట్టమంచి డి) రాయప్రోలు

50. కవిత్వ తత్త్వ విచార గ్రంథకర్త?

ఎ) కందుకూరి వీరేశలింగం బి) కట్టమంచి రామలింగా రెడ్డి

సి) కొక్కొండ వేంకటరత్నం డి) గిడుగు రామమూర్తి

**51. అభ్యుదయ కవితాయుగ కర్త?**

ఎ) శ్రీశ్రీ బి) అనిశెట్టి సి) ఆరుద్ర డి) దాశరథి

**52. మహాంధ్రోద్యమం కావ్యకర్త?**

ఎ) ఆరుద్ర బి) దాశరథి సి) కాళోజి డి) తాపీ ధర్మారావు

**53. 'నీలిమేఘాలు' కవితా సంపుటి ఏ ఉద్యమానికి చెందింది?**

ఎ) భావ కవితా ఉద్యమం బి) అభ్యుదయ కవితా ఉద్యమం

సి) స్త్రీవాద కవితా ఉద్యమం డి) దళితవాద కవితా ఉద్యమం

**54. ''స్వేచ్ఛ'' నవలా రచయిత**

ఎ) రంగనాయకమ్మ బి) ఓల్గా సి) జయప్రభ డి) సావిత్రి

**55. దళిత కవితా సంపుటి ''పంచమ వేదం'' కర్త?**

ఎ) డా॥ ఎండ్లూరి సుధాకర్ బి) శిఖామణి సి) సతీష్ చందర్ డి) మద్దూరి నగేష్ బాబు

**56. తెలుగులో తొలి యాత్రా చరిత్ర గంథం?**

ఎ) కాశ్మీరు దీపకళిక బి) కాశీ యాత్ర చరిత్ర

సి) హైదరాబాదు యాత్రా చరిత్ర డి) అమెరికా యాత్ర చరిత్ర

**57. తెలుగులో తొలి వ్యాస సంకలనం?**

ఎ) సాహితీ సౌరభం బి) హితసూచిని

సి) సాహితీ పరిమళం డి) సాహిత్యంలో సంశయాలు

**58. తెలుగులో తొలి నాటిక?**

ఎ) చరమాంకము బి) ఇనుప తెరలు సి) తప్పెవరిది డి) కప్పలు

**59. 'కాంతం కథలు' రచయిత**

ఎ) శ్రీపాద సుబ్రహ్మణ్యం బి) చలం సి) మునిమాణిక్యం డి) వేలూరి శివరామశాస్త్రి

**60. సాక్షి వ్యాస సంపుటి రచయిత?**

ఎ) పానుగంటి లక్ష్మీనరసింహరావు బి) చిలకమర్తి సి) గురజాడ డి) శ్రీశ్రీ

జవాబులు

1) బి 2) సి 3) డి 4) ఎ 5) బి 6) సి 7) ఎ 8) డి 9) బి 10) సి 11) డి 12) బి 13) సి 14) డి 15) బి 16) సి 17) డి 18) ఎ 19) బి 20) సి 21) ఎ 22) డి 23) బి 24) బి 25) ఎ 26) బి 27) సి 28) బి 29) సి 30) ఎ 31) బి 32) సి 33) బి 34) సి 35) ఎ 36) బి 37) సి 38) బి 39) ఎ 40) సి 41) బి 42) ఎ 43) బి 44) సి 45) బి 46) బి 47) సి 48) బి 49) సి 50) బి 51) ఎ 52) బి 53) సి 54) బి 55) సి 56) బి 57) బి 58) సి 59) సి 60) ఎ

# టెట్ - తెలుగు పేపర్ 1

## 2వ ప్రకరణం – కవులూ, కావ్యాలూ, రచనలు, ప్రక్రియలు

కంటెంట్ సిలబస్‌లో అతి విస్తృతమైంది. అతి ముఖ్యమైంది. ఈ ప్రకరణంలో 5 లేదా 6 ప్రశ్నలు రావచ్చు.

1. నన్నయకు ముందున్న యుగాన్ని ఏమంటారు?

**జ. (ప్రాఙ్నన్నయ యుగం)**

2. కవుల ప్రాధాన్యాన్ని అనుసరించి యుగ విభజన చేసిన సాహిత్య చరిత్రకారుడు?

**జ. (ఆచార్య పింగళి లక్ష్మీకాంతం)**

3. కవుల పోషించిన రాజవంశాల ఆధారంగా యుగ విభజన చేసిన సాహిత్య చరిత్రకారుడు?

**జ. (ఆరుద్ర – సమగ్రాంధ్ర సాహిత్యం)**

4. తెలుగులో తొలి గద్య శాసనం?

**జ. (క్రీ.శ. 575 నాటి ఎర్రగుడిపాడు శాసనం)**

5. తెలుగులో తొలి పద్య శాసనం?

**జ. (అద్దంకి పండరంగ శాసనం – క్రీ.శ. 848)**

6. నన్నయ ఎవరి ఆస్థాన కవి?

**జ. (రాజరాజ నరేంద్రుని)**

7. నన్నయ మహాభారతంలో ఎన్ని పర్వాలు అనువదించాడు?

**జ. (రెండున్నర పర్వాలు. ఆదిసభ పర్వాలు, అరణ్య పర్వ సగభాగం)**

8. నన్నయ రాసిన వ్యాకరణ గ్రంథం

**జ. (ఆంధ్రశబ్ద చింతామణి)**

9. నన్నయ కవితా గుణాలు

**జ. (1. ప్రసన్న కథాకలితార్థయుక్తి, 2 అక్షరరమ్యత, 3. నానారుచిరార్థ సూక్తినిధిత్వం)**

10. నన్నయ బిరుదులు?

**జ. (ఆదికవి, శబ్దశాసనుడు లేదా వాగనుశాసనుడు)**

11. నన్నయకు భారతాంధ్రీకరణలో సహకరించిన లేఖకుడు?

**జ. (నారాయణ భట్టు)**

12. మహాభారతానికున్న మరో పేరు?

**జ. (జయ)**

13. సంస్కృత మహాభారత రచయిత?

**జ. (వేదవ్యాసుడు)**

14. పంచమ వేదమని దేన్ని పిలుస్తారు?

జ. **(మహాభారతం)**

15. శివకవి యుగంగా ఏ కాలాన్ని పరిగణిస్తారు?

జ. **(క్రీ.శ. 12వ శతాబ్ది)**

16. శివ కవిత్రయంగా ప్రసిద్ధులెవరు?

జ. **(1. నన్నెచోడుడు, 2. మల్లిఖార్జున పండితారాధ్యుడు, 3. పాల్కురికి సోమన)**

17. 'కుమార సంభవం' కావ్యకర్త?

జ. **(నన్నెచోడుడు)**

18. తెలుగులో తొలిశతకం – శతకకర్త?

జ. **(వృషాధిప శతకం – పాల్కురికి సోమన)**

19. వృషాధిప శతకం ఏ ఛందస్సులో ఉంది?

జ. **(చంపక–ఉత్పల మాలలు)**

20. బసవోదాహరణకర్త

జ. **(పాల్కురికి సోమన)**

21. పాల్కురికి సోమన రాసిన పురాణ గ్రంథం?

జ. **(బసవ పురాణం)**

22. మార్గదేశ కవితలను తొలిసారిగా ప్రస్తావించిన కవి?

జ. **(నన్నెచోడుడు)**

23. కవిరాజశిఖామణి బిరుదున్న కవి?

జ. **(నన్నెచోడుడు)**

24. శివతత్త్వసార గ్రంథకర్త

జ. **(మల్లిఖార్జున పండితారాధ్యుడు)**

25. తిక్కన ఎవరి ఆస్థాన కవి?

జ. **(మనుమసిద్ధి)**

26. మనుమసిద్ధికి తిక్కన అంకితమిచ్చిన గ్రంథం?

జ. **(నిర్వచనోత్తర రామాయణం)**

27. నిర్వచనోత్తర రామాయణం ఏ కోవకు చెందిన కావ్యం?

జ. **(పద్య కావ్యం)**

28. తిక్కన భారతంలో ఎన్ని పర్వాలు అనువదించాడు?

జ. **(విరాట పర్వం నుండి స్వర్గారోహణ పర్వం వరకు 15 పర్వాలు)**

29. తిక్కన ప్రతిపాదించిన కొత్త మతం?

జ. **(హరిహరద్వైతం)**

30. తిక్కన భారతాన్ని ఎవరికి అంకితమిచ్చాడు?

జ. **(హరిహరనాథుడు)**

31. తిక్కన బిరుదులు?

జ. **(కవిబ్రహ్మ, ఉభయకవి మిత్రుడు)**

32. తిక్కన కవితా రీతుల్లో ప్రధానమైనవి?

జ. **(నాటకీయత, వ్యంగ్యం, తెలుగుదనం)**

33. ఎ) తిక్కన అంకితం తీసుకొన్న గ్రంథం?

జ. **(కేతన దశకుమార చరిత్ర)**

34. తిక్కన జన్మస్థానం

జ. **(గుంటూరు)**

35. భారతాంధ్రీకరణలో తిక్కనకు లేఖకుడు

జ. **(గురునాథుడు)**

36. మార్కండేయ పురాణకర్త?

జ. **(మారన)**

37. సుమతీ శతకకర్త?

జ. **(బద్దెన)**

38. సుమతీ శతక మకుటం?

జ. **(సుమతీ – పద మకుటం)**

39. సుమతీ శతక పద్యాలు ఏ ఛందస్సులో ఉన్నాయి?

జ. **(కంద పద్యాల్లో)**

40. ఎఱ్రన ఎవరి ఆస్థాన కవి?

జ. **(ప్రోలయ వేమారెడ్డి)**

41. ఎఱ్రన బిరుదులు?

జ. **(ప్రబంధ పరమేశ్వరుడు, శంభుదాసుడు)**

42. తెలుగులో తొలి క్షేత్రమాహాత్య కావ్యం?

జ. **(ఎఱ్రన – నృసింహపురాణం)**

43. అరణ్య పర్వ శేష రచించిన కవి?

జ. **(ఎఱ్రన)**

44. సూక్తివైచిత్రి ఎవరి కవితాగుణం?

జ. **(ఎఱ్రన)**

45. కవిత్రయం ఎవరు?

జ. **(నన్నయ, తిక్కన, ఎర్రన)**

46. ఉత్తర హరివంశ గ్రంథకర్త?

జ. **(నాచన సోమన)**

47. నాచన సోమన బిరుదులు?

జ. **(సంవిధాన చక్రవర్తి, నవీన గుణసనాథుడు)**

48. రంగనాథ రామాయణ కర్త?

జ. **(గోన బుద్ధారెడ్డి)**

49. తెలుగులో తొలి ద్విపద రామాయణం?

జ. **(రంగనాథ రామాయణం)**

50. చంపూ కావ్యమంటే?

జ. **(పద్య గద్యాత్మకమైన కావ్యం)**

51. భాస్కర రామాయణ కర్తలు?

జ. **(1. హుళక్కి భాస్కరుడు, 2. మల్లిఖార్జున భట్టు, 3. కుమార రుద్రదేవుడు, 4. అయ్యలార్యుడు)**

52. తెలుగులో తొలి చంపూ రామాయణం?

జ. **(భాస్కర రామాయణం)**

53. శ్రీనాథ యుగం (లేదా) కావ్యయుగంగా ఏ కాలాన్ని గుర్తించారు?

జ. **(15వ శతాబ్ది)**

54. శ్రీనాథుడు ఎవరి ఆస్థానంలో విద్యాధికారి?

జ. **(పెదకోమటి వేమారెడ్డి)**

55. శ్రీనాథుని గ్రంథాల్లో ప్రతిష్ఠాత్మకమైన గ్రంథం?

జ. **(శృంగార నైషధం)**

56. శృంగార నైషధం ఏ కావ్యానికి అనువాదం?

జ. **(సంస్కృత హర్ష నైషధం)**

57. శృంగారనైషధ కృతిపతి?

జ. **(మామిడి సింగన)**

58. శ్రీనాథుడు రాసిన వీరగాధా కావ్యం?

జ. **(పలనాటి వీర చరిత్ర)**

59. 'దేశ భాషలందు తెలుగు లెస్స' తొలిసారిగా ఏ గ్రంథంలో చెప్పబడింది?

జ. **(క్రీడాభిరామం – శ్రీనాథుడు)**

60. శ్రీనాథుడు రాసిన వీధినాటకం?

జ. **(క్రీడాభిరామం)**

61. శ్రీనాథుడికి కనకాభిషేకం ఎవరి ఆస్థానంలో జరిగింది?

జ. **(ప్రౌఢదేవరాయలు)**

62. శ్రీనాథునితో పోటీపడి ఓడిన పండితుడు?

జ. **(గౌఢ డిండిమభట్టు)**

63. హరవిలాస కృతిపతి?

జ. **(అవబితిప్పయ్య శెట్టి)**

64. శ్రీనాథుని కాశీఖండం కృతిపతి?

జ. **(వీరభద్రారెడ్డి)**

65. శ్రీనాథుని భీమఖండం కృతిపతి?

జ. **(బెండపూడి అన్నయమంత్రి)**

66. చాటుకవిగా ప్రసిద్ధుడు?

జ. **(శ్రీనాథుడు)**

67. పోతన గురువు?

జ. **(ఇవటూరి సోమనారాధ్యుడు)**

68. పోతన రాసిన దండకం?

జ. **(భోగినీ దండకం)**

69. పోతన రాసిన అలభ్యశతకం?

జ. **(నారాయణ శతకం)**

70. పోతన భాగవతాన్ని ఎవరికి అంకితమిచ్చాడు?

జ. **(శ్రీరామచంద్రుడు)**

71. భోగినీ దండక కృతిపతి

జ. **(రావుసింగ భూపాలుడు)**

72. జైమినీ భారతకర్త?

జ. **(పిల్లలమర్రి పినవీరభద్రుడు)**

73. 'శృంగార శాకుంతలం' కర్త?

జ. **(పిల్లలమర్రి పినవీరభద్రుడు)**

74. 'వాణినారాణి' అని సగర్వంగా చాటిన కవి?

జ. **(పిల్లలమర్రి పినవీరభద్రుడు)**

75. తెలుగులో తొలి జంటకవులు?

జ. **(నందిమల్లయ – ఘంటసింగనలు)**

76. నంది, ఘంట కవులు రాసిన గ్రంథం?

**జ. (ప్రబోధ చంద్రోదయం)**

77. సింహాసనద్వాత్రింశత కర్త?

**జ. (కొరవి గోపరాజు)**

78. 'భోజరాజీయం' గ్రంథకర్త?

**జ. (అనంతామాత్యుడు)**

79. 'గోవ్యాఘ్ర సంవాదం' కథ ఏ కావ్యంలోనిది?

**జ. (భోజరాజీయం)**

80. హరిశ్చంద్రోపాఖ్యాన కర్త?

**జ. (గౌరన)**

81. పదకవితా పితామహుడు?

**జ. (తాళ్లపాక అన్నమాచార్యులు)**

82. 'అదివో అల్లదివో శ్రీహరివాసము' సంకీర్తన రచయిత?

**జ. (తాళ్లపాక అన్నమయ్య)**

83. సుభద్రా కళ్యాణం ద్విపదలో రాసిన తొలి కవయిత్రి?

**జ. (తాళ్లపాక తిమ్మక్క)**

84. నీతి సీసపద్య శతక కర్త?

**జ. (తాళ్లపాక పెదతిరుమలాచార్యులు)**

# మూడో ప్రకరణం –ప్రాక్టీస్ బిట్స్

## సిలబస్

1. **క్రియలు**

   ఎ) సమాపక క్రియలు
   బి) అసమాపక క్రియలు
   సి) అకర్మక క్రియలు
   డి) సకర్మక క్రియలు

2. **వాక్యాలు – భేదాలు – రకాలు**

   కర్తృర్థక – కర్మణ్యార్థక వాక్యాలు
   ప్రత్యక్ష – పరోక్ష వాక్యాలు
   వాక్య నిర్మాణం – వాక్య క్రమం – సంఘటనాక్రమం

3. **ఆధునిక భాష మార్పిడి, ప్రామాణిక లేఖన రూపాలు మాండలికాలు, అర్థవిపరిణామం.**

## ప్రాక్టీస్ బిట్స్ – క్రియలు

1. **రాముడు రావణుని సహరించాడు – ఈ వాక్యంలో క్రియ**

   ఎ) అకర్మక క్రియ బి) సమాపక క్రియ సి) సకర్మక క్రియ డి) అసమాపక క్రియ

2. **రాముడు సంహరించాడు – ఈ వాక్యంలో క్రియ**

   ఎ) స కర్మక క్రియ బి) అ కర్మక క్రియ సి) సమాపక క్రియ డి) అసమాపక క్రియ

3. **'రమ అన్నం తిన్నది' – ఈ వాక్యంలో క్రియ**

   ఎ) సమాపక క్రియ బి) అసమాపక క్రియ సి) అకర్మక క్రియ డి) సకర్మక క్రియ

4. **స్వాతి అన్నం తిని, ఆఫీసుకు వెళ్లి పనిచేసి ఇంటికి వచ్చింది – ఈ వాక్యంలో మొదటి మూడు క్రియలు**

   ఎ) సమాపక క్రియలు
   బి) అసమాపక క్రియలు
   సి) అకర్మక క్రియలు
   డి) స కర్మక క్రియలు

1. సి 2. బి 3. ఎ 4. బి

# వాక్యాలు – లక్షణాలు భేదాలు – రకాలు

## ప్రాక్టీస్ బిట్స్

1. అర్థాన్ని తెలియజేసే పదాల కూర్పును ఏమంటారు ?
   ఎ) వాక్య నిర్మాణం బి) వాక్యం సి) పదసముదాయం డి) వాక్య సముదాయం
2. వాక్యం విన్న వెంటనే ప్రశ్నించే అవకాశం ఉండే వాక్య లక్షణం
   ఎ) యోగ్యత బి) ఆసత్తి సి) ఆకాంక్ష డి) ఆసక్తి
3. పదాల అర్థాలు అన్వయించేటప్పుడు వైరుధ్యం లేకుండా ఉండే వాక్య లక్షణం
   ఎ) ఆకాంక్ష బి) యోగ్యత సి) ఆసత్తి డి) ఆసక్తి
4. వాక్యంలో ఆవ్యవధానంగా ఉండే పదాల కూర్పును ఏమంటారు ?
   ఎ) ఆకాంక్ష బి) యోగ్యత సి) ఆసత్తి డి) ఆసక్తి
5. వాక్యంలో భాగాలు
   ఎ) కర్త బి) కర్మ సి) క్రియ డి) పైవన్నీ
6. రమ్య కాలేజికి వెళ్లింది – ఈ వాక్యంలో ఉన్న వాక్యలక్షణం
   ఎ) ఆకాంక్ష బి) యోగ్యత సి) ఆసత్తి డి) సమగ్రత
7. కట్టెలతో వంట చేస్తున్నారు – ఈ వాక్యంలో వాక్య లక్షణం
   ఎ) ఆకాంక్ష బి) యోగ్యత సి) ఆసత్తి డి) సమగ్రత
8. 'రాముడు వేళకు బడికి వెళ్లాడు' – ఈ వాక్యంలో వాక్యలక్షణం
   ఎ) యోగ్యత బి) ఆకాంక్ష సి) సమగ్రత డి) ఆసత్తి
9. సకర్మక్రియలో ఉండని అంశం.
   ఎ) కర్త బి) కర్మ సి) విశేషణం డి) క్రియ
10. అ కర్మక క్రియలో ఉండని అంశం
    ఎ) కర్మ బి) కర్త సి) క్రియ డి) విశేషణం
11. ఒక పనిని తప్పక చేయాలని చెప్పేవాక్యం
    ఎ) ప్రశ్నార్థక వాక్యం బి) విధ్యార్థక వాక్యం సి) సంశయార్థక వాక్యండి) నిషేధార్థక వాక్యం
12. ఒక పని చేయవద్దని చెప్పేవాక్యం
    ఎ) అనుమత్యర్థక వాక్యం బి) ప్రశ్నార్థక వాక్యం
    సి) నిషేధార్థక వాక్యం డి) నిశ్చయార్థక వాక్యం
13. ఏదైనా ఒక పని నిశ్చయంగా జరిగిందని చెప్పేవాక్యం
    ఎ) విధ్యర్థక వాక్యం బి) నిశ్చయార్థక వాక్యం
    సి) అనుమత్యర్థక వాక్యం డి) సంశయార్థక వాక్యం

14. ప్రశ్నను సూచించే పదం ఉన్న వాక్యం

ఎ) నిశ్చయార్థక వాక్యం  బి) అనుమత్యర్థక వాక్యం

సి) ప్రశ్నార్థక వాక్యం  డి) సంశయార్థక వాక్యం

15. ఏదైనా ఒక పనికి అనుమతించే వాక్యం

ఎ) సంశయార్థక వాక్యం  బి) అనుమత్యర్థక వాక్యం

సి) నిశ్చయార్థక వాక్యం  డి) ఆశ్చర్యార్థక వాక్యం

16. ఏదైనా ఒక పనికి అనుమతిని నిరాకరించే వాక్యం

ఎ) అనుమత్యర్థక వాక్యం  బి) ఆశ్చార్యార్థక వాక్యం

సి) నిషేధార్థక వాక్యం  డి) వ్యతిరేక అనుమత్యర్థ వాక్యం

17. ఏదైనా ఒక పని జరుగలేదని చెప్పేవాక్యం

ఎ) నిషేధార్థక  బి) వ్యతిరేకార్థక వాక్యం

సి) నిశ్చయార్థక వాక్యం  డి) సంశయాత్మక వాక్యం

18. వాక్యంలో ఒకకర్త, ఒకకర్మ, ఒకక్రియ ఉంటే ఆ వాక్యాన్ని ఏమంటారు ?

ఎ) సంయుక్త వాక్యం  బి) సంశ్లిష్ట వాక్యం  సి) సామాన్య వాక్యం  డి) అసాధారణ వాక్యం

19. ఒక వాక్యంలో మరికొన్ని వాక్యాలు ఇమిడి ఉంటే ఆ వాక్యాన్ని ?

ఎ) సామాన్య  బి) సంశ్లిష్ట  సి) సంయుక్త  డి) అ సామాన్య

20. సంశ్లిష్ట వాక్యంలో ప్రధాన వాక్యనికి మరోపేరు ?

ఎ) విశేషణ వాక్యం  బి) అనుబంధ వాక్యం  సి) విశేష్య వాక్యం  డి) సమాహక వాక్యం

21. రెండు లేదా అంతకన్నా ఎక్కువ వాక్యాలను ఒకే సముచ్ఛయంతో కలిపి రాస్తే అది ఏ వాక్యం ?

ఎ) సంశ్లిష్ట  బి) సంయుక్త  సి) సామాన్య  డి) సముచ్ఛయ

22. 'సూర్యోదయం కాగానే, పద్మాలు వికసిస్తాయి' – ఇది ఏ వాక్యం ?

ఎ) సామాన్య వాక్యం  బి) సంయుక్త వాక్యం  సి) సంశ్లిష్ట వాక్యం  డి) నిశ్చయార్థక వాక్యం

23. ఒకరు అన్న మాటలు యథాతథంగా చెపితే అది ఏ అనుకరణవాక్యం ?

ఎ) పరోక్ష వాక్యం  బి) ప్రత్యక్ష వాక్యం  సి) తటస్థ వాక్యం  డి) పైవన్నీ

24. ఒకరి మాటల సారాంశాన్ని తన మాటల్లో చెబితే అది ఏ అనుకరణ వాక్యం ?

ఎ) ప్రత్యక్ష  బి) తటస్థ  సి) పరోక్ష  డి) వ్యక్తిగత

25. అనుకరణ వాక్యాలు ఎన్ని విధాలు ?

ఎ) రెండు  బి) మూడు  సి) నాలుగు  డి) ఆరు

26. ఈ వాక్యాలను సంఘటనాక్రమంలో కూర్చండి?

1) ముత్యాల సరాలు మాత్రా గణ ప్రాధాన్యం కలవి.

2) గేయ సాహిత్యంలో మాత్రాగణ ప్రాధాన్యం ఉంటుంది.

3) ఒక మాత్రా కాలంలో ఉచ్ఛరించేది లఘువు.

4) రెండు మాత్రల కాలంలో ఉచ్ఛరించేది గురువు.

5 వీటిని మాత్రా గణాలంటారు

ఎ) 1,2,4,3,5 బి) 2,1,3,4,5 సి) 5,4,1,3,2 డి) 3,4,2,1,5

**జవాబులు**

1) బి 2) సి 3) బి 4) సి 5) డి 6) ఎ 7) బి 8) డి 9) సి 10) ఎ11) బి12) సి13) బి14) సి
15) బి16) డి17) బి18) సి19) బి20) సి21) బి22) సి23) బి24) సి25) బి 26) బి

# 3. ఆధునిక భాష మార్పిడి – ప్రాక్టీస్ బిట్స్

1. **గ్రాంథిక భాష అంటే ?**

   ఎ) గ్రామ్య భాష బి) కావ్య భాష సి) తత్సమ భాష డి) తద్భవ భాష

2. **ఆధునిక భాష అంటే ?**

   ఎ) మాండలిక భాష బి) కావ్య భాష

   సి) ప్రామాణిక వ్యావహారక భాష డి) గ్రామ్య భాష

3. **'విబుధ జనుల వల్ల విన్నంత కన్నంత' వాక్యాన్ని ఆధునిక భాషలో రాస్తే**

   ఎ) విబుధ జనుల వల్ల వినినంత కనినంత బి) విబుధ జనుల ద్వారా విన్నంత కనినంత

   సి) పండితుల నుండి విన్న, తెలిసికొన్న డి) పండిత జనుల వల్ల విన్నంత కన్నంత

4. **'దేశభాషలందు తెలుగు లెస్స' – వాక్యాన్ని ఆధునిక భాషలో రాస్తే**

   ఎ) దేశ భాషల్లో తెలుగుగొప్పది బి) దేశభాషల్లో తెలుగు లెస్స

   సి) దేశభాషలందు తెలుగు గొప్పది డి) దేశభాషల్లో తెలుగు శ్రేష్ఠమైంది

5. **'అట..జనికాంచె భూమిసురుండు' – వాక్యాన్ని వ్యావహారిక భాషలో రాస్తే**

   ఎ) అటచని భూమి సురుండు కాంచె బి) అక్కడకి పోయి బ్రాహ్మణుడు చూశాడు

   సి) అటకు వెళ్లి బ్రాహ్మణుడు కాంచెను డి) అక్కడకు పోయి బ్రాహ్మణుడు కాంచెను

6. **'భూతహితంబు..గోరి యుచ్చరించు మాట కీశ్వరుండైన మెచ్చు గదా'! – ఈ వాక్యాన్ని వ్యావహారిక భాషలో రాస్తే**

   ఎ) భూత హితమ్ము కోరి ఉచ్చరించే మాటకీశ్వరుడు మెచ్చుగదా!

   బి) భూతహితాన్ని గొరి ఉచ్చరించు మాటకీశ్వరుడు మెచ్చునుగదా!

   సి) భూతహితాన్ని కోరి పలికే మాటకి ఈశ్వరుడు మెచ్చుకుంటాడు గదా!

   డి) భూత హితాన్ని కోరి పలికే మాట కీశ్వరుడు మెచ్చుతాడు కదా!

**జవాబులు**

1) బి 2) సి 3) సి 4) ఎ 5) బి 6) సి

# 4. ప్రామాణిక లేఖన రూపాలు - ప్రాక్టీస్ బిట్స్

1. **మొట్ట మొదటి సారిగా లిపి భేదాలను గూర్చి చర్చించిన బౌద్ధ గ్రంథం ఏది ?**
   ఎ) బుద్ధ చరిత్ర బి) లలిత విస్తరం సి) వినయ పిటకం డి) గణ సుత్తం
2. **భారతీయ లిపి దేని నుంచి పరిణమించిందని భాషా శాస్త్ర వేత్తల అభిప్రాయం ?**
   ఎ) పారశీక లిపి బి) చాళుక్య లిపి సి) చిత్ర లిపి డి) దేవ నాగర లిపి
3. **నన్నయ భారతాన్ని ఏ లిపిలో రాశాడు ?**
   ఎ) వేంగీ చాళుక్య లిపి బి) ప్రాచీన తెలుగు లిపి
   సి) చిత్ర లిపి డి) హలగన్నడు లిపి
4. **దంత్యచ జలపై స్పష్టత కోసం ( ̱ ) గుర్తును ఉంచాలని సూచించిన పండితుడు**
   ఎ) సి.పి.బ్రౌన్ బి) చిన్నయ సూరి సి) గిడుగు రామమూర్తి డి) ఎ.డి. కాంప్‌బెల్
5. **తెలుగు కన్నడ భాషల ఉమ్మడి లిపి ఏది ?**
   ఎ) బ్రాహ్మీ లిపి బి) పల్లవ లిపి సి) వేంగీ చాళుక్య లిపి డి) కాకతీయ లిపి

**జవాబులు**

1) బి 2) సి 3) ఎ 4) బి 5) సి

# కుండలికాలు - ప్రాక్టీస్ బిట్స్

1. **మాండలిక భాషకు పర్యాయ పదం ఏది ?**
   ఎ) ఉపభాష బి) ప్రాంతీయ భాష సి) ప్రాదేశిక భాష డి) పైవన్నీ
2. **వృత్తి పదకోశం ఆధారంగా తెలుగు భాషలో నాలుగు మాండలికాలను నిర్ధారించిన భాషా శాస్త్ర వేత్త ఎవరు ?**
   ఎ) ఆచార్య జి.యన్.రెడ్డి బి) ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి
   సి) డా॥ బూదరాజు రాధాకృష్ణ డి) ఆచార్య చేకూరి రామారావు
3. **మాండలిక భేదాలను ప్రాంతీయ, సామాజిక, చారిత్రక జీవశాస్త్రాను సారంగా వర్గీకరించిన భాషా శాస్త్రవేత్త ఏవరు ?**
   ఎ) ఆచార్య పర్వత నేని సుబ్బారావు బి) ఆచార్య చేకూరి రామారావు
   సి) ఆచార్య వెలమల సిమ్మన్న డి) ఆచార్య హేతు విశ్వనాధ రెడ్డి

4. సమాజంలో ఉన్నత స్థాయి వ్యక్తులు మాట్లాడే భాష ఏది ?

ఎ) ప్రాంతీయ మాండలికం  బి) ప్రామాణిక మాండలికం

సి) అ ప్రామాణిక మాండలికం  డి) వైయక్తిక మాండలికం

5. సంఘంలో తక్కువ స్థాయి వారు మాట్లాడే మాండలిక భాష ఏది ?

ఎ) గ్రామ్య మాండలికం  బి) ప్రామాణిక మాండలికం

సి) కులమాండలికం  డి) అ ప్రామాణిక మాండలికం

6. ఒక వ్యక్తి భాష ఇతరుల భాష కన్నా భిన్నంగా ఉంటే దాన్ని ఏ మాండలికం అంటారు ?

ఎ) కుల మాండలికం  బి) వైయక్తిక మాండలికం

సి) అప్రామాణిక మాండలికం  డి) ప్రామాణిక మాండలికం

7. స్థల మాండలికాలు ఏర్పడటానికి కారణం ఏది ?

ఎ) రాజకీయ కారణం  బి) కులాల ప్రభావం

సి) భౌగోళిక కారణం  డి) అన్యభాషల ప్రభావం

8. రాయలసీమ మాండలికానికి ఉన్న మరో పేరు ?

ఎ) పూర్వ మండల మాండలికం  బి) దక్షిణ మండల మాండలికం

సి) ఉత్తర మండల మాండలికం  డి) మధ్య మండల మాండలికం

9. 'పోరి పదం' ఏ మాండలికానికి చెందింది ?

ఎ) తెలంగాణ మాండలికం  బి) రాయల సీమ మాండలికం

సి) కోస్తాంధ్ర  డి) కళింగాంధ్ర

10. 'మద్దేల' అనే అప్రామాణానికి పదానికి ప్రామాణిక పదం ఏది ?

ఎ) మద్దేనం  బి) మజ్యాన్నం  సి) మధ్యాన్నం  డి) మధ్యాణ్ణం

11. ఈ క్రింది జిల్లాల్లో తెలంగాణ మాండలికం మాట్లాడే జిల్లా ఏది ?

ఎ) గుంటూరు  బి) శ్రీ కాకుళం  సి) నెల్లూరు  డి) ఖమ్మం

12. రాయలసీమ మాండలికంలో 'కసవు' అనే పదాన్ని కొస్తాంధ్ర లో ఏమంటారు ?

ఎ) దుమ్ము  బి) గడ్డి  సి) ధూళి  డి) గింజలు

**జవాబులు**

1) డి 2) బి 3) సి 4) బి 5) డి 6) బి 7) సి 8) బి 9) ఎ 10) సి

11) డి 12) బి

# 6. అర్థ విపరిణామం - ప్రాక్టీస్‌బిట్స్

1. ఒక పదం గతంలో కన్నా సంకుచిత పరిధిలో వాడుకలో ఉంటే దాన్ని ఏమంటారు?

   ఎ) అర్థ వ్యాకోచం  బి) అర్థ సంకోచం  సి) అర్థ గౌరవం  డి) అర్థా పకర్ష

2. ప్రత్యక్షంగా అశ్లేలాలు, అ శుభాలు పలకకుండా పరోక్షంగా కొత్త పద బంధాలను ప్రయోగించడాన్ని ఏమంటారు ?

   ఎ) న్యూ నీకరణ  బి) అర్థ సంకోచం  సి) సభ్యోక్తి  డి) అర్థ విస్తృతి

3. 'తైలం' పదం ప్రస్తుతం ఏ అర్థ విపరిణామంలో ఉంది ?

   ఎ) అర్థ వ్యాకోచం  బి) అర్థ సంకోచం  సి) అర్థా పకర్ష  డి) అర్థ గౌరవం

4. 'కోక' పదం ప్రస్తుతం ఏ అర్థ విపరిణామంలో ఉంది ?

   ఎ) అర్థ విస్తృతి  బి) అర్థ సంకోచం  సి) అర్థ గౌరవం  డి) న్యూనీకరణ

5. అర్థ న్యూనీకరణకు మరో పేరు

   ఎ) అర్థ సంకోచం  బి) అర్థ గౌరవం  సి) అర్థా పకర్ష  డి) అర్థ విస్తృతి

6. 'అతడు ధర్మరాజు' వాక్యంలో ఏ అర్థ విపరిణామం ఉంది ?

   ఎ) అర్థ గౌరవం  బి) ఆలంకారిక ప్రయోగం  సి) అర్థా పకర్ష  డి) అర్థ విస్తృతి

7. అర్థ విస్తృతికి మరోపేరు ?

   ఎ) అర్థ సంకోచం  బి) అర్థా పకర్ష  సి) అర్థ గౌరవం  డి) అర్థ వ్యాకోచం

8. గతంలో నింద్యార్థంలో ఉండి ప్రస్తుతం అర్థ గౌరవం పొందిన పదం ?

   ఎ) తైలం  బి) సన్యాసి  సి) సభికులు  డి) నెయ్యి

9. 'అతడు సన్యాసి' - ఏ అర్థ పరిణామానికి చెందింది ?

   ఎ) అర్థా పకర్ష  బి) అర్థ గౌరవం  సి) ఆలంకారిక ప్రయోగం  డి) అర్థ వ్యాకోచం

10. సభ్యోక్తి పదానికి మరోపేరు ?

    ఎ) సరసోక్తి  బి) సౌమ్యోక్తి  సి) సహజోక్తి  డి) సభికోక్తి

11. 'రైలు బండి' పదం ప్రస్తుతం ఏ అర్థ పరిణామం చెందింది ?

    ఎ) అర్థ వ్యాకోచం  బి) అర్థ సంకోచం  సి) వస్తు పరిణామం  డి) అర్థ గౌరవం

12. పండిట్ నెహ్రూ ప్రధాని పదవిలో ఉండగా పరమ పదించాడు - ఈ వాక్యం ఏ అర్థ విపరిణామానికి చెందింది ?

    ఎ) అర్థ గౌరవం  బి) సభ్యోక్తి  సి) అర్థా పకర్ష  డి) అర్థ వ్యాకోచం

**జవాబులు**

1) బి 2) సి 3) ఎ 4) సి 5) బి 6) డి 7) సి 8) ఎ 9) బి 10) సి 11) బి

# కంటెంట్ – నాల్గో ప్రకరణం – సిలబస్

1. వర్ణమాల, కళలు, ద్రుత ప్రకృతికాలు, పరుషాలు, సరళాలు
2. భాషా భాగాలు, వచనాలు, కాలాలు, లింగం విభక్తులు, విరామచిహ్నాలు
3. సంధులు, సమాసాలు, ప్రకృతి – వికృతిలు, వ్యతిరేక పదాలు, పర్యాయపదాలు, నానార్థాలు, వ్యుత్పత్త్యర్థాలు, పొడుపుకథలు, సామెతలు, జాతీయాలు
4. ఛంధస్సు, అలంకారాలు

## నాల్గో ప్రకరణం I

## 1 – 1 వర్ణమాలు – ప్రాక్టీస్‌బిట్స్

1. వర్ణమాలలో ప్రస్తుతం అచ్చులుఎన్ని?

ఎ) 16　　బి) 123　　సి) 14　　డి) 15

2. ప్రస్తుతం వర్ణమాలలో అచ్చుల నుంచి తొలగించిన అక్షరాలు ఏవి?

ఎ) ఋ ౠ　　బి) .......　　సి) 142　　డి) ఏవీ కావు

3. అచ్చులకున్న మరోపేరు?

ఎ) వ్యంజనాలు　　బి) స్వరాలు　　సి) ప్రాణాలు　　డి) హల్లులు

4. వర్ణమాలలో హల్లులు మొత్తం ఎన్ని?

ఎ) 56　　బి) 36　　సి) 37　　డి) 4 – 40

5. వ్యంజనాలంటే ఏమిటి?

ఎ) అచ్చులు　　బి) హల్లులు　　సి) మహ ప్రాణాలు　　డి) ఉభయాక్షరాలు

6. పరుషాలు ఏవి?

ఎ) గ,జ,జ,ద,బ లు　　బి) బ,భ,ద,ధ,నలు　　సి) క,చ,ట,త,ప లు　　డి) ఖ,ఛ,ఠ,థ,ఫలు

7. సరళాలు ఏవి?

ఎ) క,చ,ట,త,ప లు　　బి) గ,జ,డ,ద,బలు　　సి) శ –ష – సహలు　　డి) ఘ,ఝ,ఢ,ధ,భ లు

8. అనునాసికాలు ఏవి?

ఎ) ..,ఞ,ణ,న,మ　　బి) థ,ధ,న,మ　　సి) ప,ఫ,బ,భ,మ　　డి) ఛ,ఝ,ణ,న

**సమాధానాలు**

1. బి　2. సి　3. బి　4. సి　5. బి　6. సి　7. బి　8. ఎ

# (1 –2) కళలు, ద్రుత ప్రకృతికాలు – ప్రాక్టీస్‌బిట్స్

1. **ద్రుతం అంటే ఏమిటి?**

   ఎ) నకారం బి) ను సి) ని డి)న్

2. **ద్రుత ప్రకృతికం అంటే ఏమిటి?**

   ఎ) నకారం చివర ఉన్నది బి) న్ చివర ఉన్నది

   సి) ను కారం చివర ఉన్నది డి) పైవన్నీ

3. **ప్రసన్నులయ్యెడున్ అనేది ఏ అర్థానికి సంబంధించిన ద్రుత ప్రకృతికం?**

   ఎ) ఛేదర్థకం బి) ఆశీర్వాద్యర్థకం సి) శత్రర్థకం డి) తుమన్నర్థాకం

4. **వత్తున్, వచ్చెదన్ వంటి ద్రుత ప్రకృతికాలు ఏ పురుష కు చెందినవి?**

   ఎ) ప్రథమ పురుష ఏకవచనాలు బి) ఉత్తమ పురుష బహువచనాలు

   సి) ఉత్తమ పురుష ఏకవచనాలు డి) మధ్యమ పురుషు ఏకవచనాలు

5. **తుమన్నర్థక ద్రుతప్రకృతికం ఏది?**

   ఎ) కొట్టగన్ బి) కొట్టెడున్ సి) కొట్టుచున్ డి) కొట్టినన్

6. **చేయుచున్ అనే ద్రుత ప్రకృతికం ఏ క్రియకు సంబంధించింది?**

   ఎ) అనంతర్యార్థకం బి) శత్రర్థకం సి) తుమన్నర్థకం డి) ఛేదర్థకం

7. **ఈ క్రింది వాటిలో అవ్యయ ద్రుతప్రకృతికం ఏది?**

   ఎ) వచ్చితిన్ బి) వచ్చెదను సి) వలెన్ డి) రాగలను

8. **కళలు అంటే ఏమిటి?**

   ఎ) శత్రర్థకాలు బి) తుమన్నర్థకాలు

   సి) ఆశీర్వాద్యర్థకాలు డి) ద్రుత ప్రకృతికాలు కానివి

9. **'తిని' తినక క్రియలు దేనికి సంబంధించినవి?**

   ఎ) ద్రుతాలు బి) కళలు సి) ద్రుతప్రకృతికాలు డి) అవ్యయాలు

10. **ఈ క్రింది వాటిలో 'కళ' ఏది?**

    ఎ) చేసినన్ బి) చేయగన్ సి) తినినన్ డి) మిన్నక

**జవాబులు**

1. ఎ 2. డి 3. బి 4. సి 5. డి 6. బి 7. సి 8. డి 9. బి 10. డి

# (4 –2) భాషా భాగాలు – ప్రాక్టీస్‌బిట్స్

1. **నామవాచకానికి మరోపేరు?**

   ఎ) విశేషణం  బి) సర్వనామం  సి) విశేష్యం  డి) అవ్యయం

2. **'సదస్సు' – అనేది ఏ నామవాచకం?**

   ఎ) సమస్త నామవాచకం  బి) జాతి నామవాచకం

   సి) సంజ్ఞానామవాచకం  డి) గుణ నామవాచకం

3. **క్రియా నామ వాచకానికి మరోపేరు?**

   ఎ) గుణ నామవాచకం  బి) జాతి నామవాచకం

   సి) కృదంత నామవాచకం  డి) సమస్త నామవాచకం

4. **'మంచి' అనే పదం ఏ విశేషణం?**

   ఎ) క్రియా విశేషణం  బి) గుణ విశేషణం  సి) విధేయ విశేషణం  డి) ఏదీకాదు

5. **భూత కాలాన్ని తెలిపే అసమాపక క్రియను ఏమంటారు?**

   ఎ) భేదర్థకం  బి) శత్రర్థకం  సి) తుమన్నర్థకం  డి)క్త్వార్థం

6. **'పండితే, తింటే' అనేవి ఏ క్రియా రూపాలు?**

   ఎ) భేదర్థకాలు  బి) శత్రర్థకాలు  సి) క్త్వార్థకాలు  డి) తుమన్నర్థకాలు

7. **'తర్వాత' అనే అర్థం వచ్చే క్రియా పదం ఏది?**

   ఎ) శత్రర్థకం  బి) అనంతర్యార్థకం  సి) భేదర్థకం  డి) తుమన్నర్థకం

8. **అన్ని కాలాల్లో వర్తించే క్రియా పదాలు ఏవి?**

   ఎ) క్త్వార్థకాలు  బి) సమాపక క్రియలు  సి) భూతకాల క్రియలు  డి)తద్ధర్మార్థక క్రియలు

9. **'ఆ – ఈ – ఏ' అనేవి ఏ సర్వనామాలు?**

   ఎ) సంబంధ సర్వనామాలు  బి) నిర్దేశాత్మక సర్వనామాలు

   సి) సంఖ్యావాచక సర్వనామాలు  డి) పురుష బోధకాలు

10. **అవ్యయాలు ఎన్ని విధాలు?**

   ఎ) నాలుగు  బి) మూడు  సి) రెండు  డి) ఐదు

**జవాబులు**

1. సి 2. బి 3. సి 4. బి 5. డి 6. ఎ 7. బి 8. డి 9. బి 10. సి

# (4 –3) వచనాలు – ప్రాక్టీస్ బిట్స్

**1. తెలుగుభాషలో వచనాలు ఎన్ని?**

ఎ) మూడు బి) రెండు సి) నాలుగు డి) ఐదు

**2. సంస్కృత భాషలో వచనాలు ఎన్ని?**

ఎ) రెండు బి) నాలుగు సి) మూడు డి) ఐదు

**3. తెలుగుభాషలో లేనిది, సంస్కృతంలో ఉన్న వచనమేది?**

ఎ) ఏకవచనం బి) ద్వివచనం సి) బహువచనం డి) ఏదీకాదు

**4. ఈ క్రింది వాటిలో నిత్య బహువచనం ఏది?**

ఎ) పాలు బి) చేలు సి) చెట్లు డి) ఆకులు

**5. 'సాటి' పదం ఏ వాచక పదం ?**

ఎ) సంఖ్యావాచకం బి) తుల్యవాచకపదం సి) గుణ వాచకం డి) సంజ్ఞా వాచకం

**6. సంభార వాచక పదాలు ఏవి?**

ఎ) బియ్యం బి) చింతపండు సి) ఉప్పు డి) పైవన్నీ

**7. కృష్ణానది ఏ వాచక పదం?**

ఎ) గుణ వాచకం బి) సంభార వాచకం సి) సంజ్ఞా వాచకం డి) స్థల వాచకం

**8. ఈ క్రింది వాటిలో స్థల వాచక పదాలు?**

ఎ) అక్కడ బి) ఎక్కడ సి) ఇక్కడ డి) పైవన్నీ

**9. ఈ క్రింది వాటిలో క్రిడా వాచకపదం కానిది?**

ఎ) అచ్చన గాయలు బి) చొట్టు సి) ఓమన గుంటలు డి) పెసలు

**10. ఈ క్రింది వాటిలో సర్వనామ పదాలు ఏవి?**

ఎ) అందరు బి) కొందరు సి) ఎందరు డి) పైవన్నీ

**జవాబులు**

1. బి 2. సి 3. బి 4. ఎ 5. బి 6. డి 7. సి 8. డి 9. డి 10. డి

# (4 – 4) కాలాలు – ప్రాక్టీస్ బిట్స్

1. తెలుగుభాష లో ప్రధానంగా వాడుకలో ఉన్న కాలాలు ఏన్ని?

ఎ) నాలుగు బి) మూడు సి) రెండు డి) ఆరు

2. సహజ సిద్ధంగా జరిగే పనులను తెలియజేసే కాలాన్ని ఏమంటారు?

ఎ) భూత బి) భవిష్యత్ సి) తద్ధర్మ డి) వర్తమాన

3. 'వానలు కురిసిన పంటలు పండును' – ఇది ఏ కాలం?

ఎ) భూత బి) తద్ధర్మ సి) వర్తమాన డి) భవిష్యత్

4. ప్రస్తుతాన్ని తెలియ జేసే కాలాన్ని ఏమంటారు?

ఎ) వర్తమాన కాలం బి) భూత సి) భవిష్యత్ డి) తద్ధర్మ

5. గత కాలాన్ని తెలిపేది?

ఎ) భవిష్యత్ బి) వర్తమాన సి) భూత డి) తద్ధర్మ

6. 'సూర్యుడు తూర్పున ఉదయిస్తాడు' – ఏ కాలం?

ఎ) భూతకాలం బి) తద్ధర్మ సి) వర్తమాన డి) భవిష్యత్

7. జరుగబోవు పనిని తెలియజేసే కాలాన్ని ఏమంటారు?

ఎ) వర్తమాన బి) భూత సి) భవిష్యత్ డి) తద్ధర్మ

8. 'రమ్య' చదువుతున్నది – ఇది ఏకాలం?

ఎ) భూత బి) తద్ధర్మ సి) భవిష్యత్ డి) వర్తమాన

**జవాబులు**

1. బి 2. సి 3. బి 4. ఎ 5. సి 6. బి 7. సి 8. డి

# (4 –5) లింగములు – ప్రాక్టీస్ బిట్స్

1. **తెలుగుభాషలో లింగములు ఎన్ని?**

ఎ) నాలుగు బి) మూడు సి) రెండు డి) ఆరు

2. **లింగ ప్రాధాన్యం తెలుగు భాషలో దేన్ని అను సరించి నిర్ణయిస్తారు?**

ఎ) శబ్ద ప్రాధాన్యం బి) అర్థ ప్రాధాన్యం సి) శబ్దార్థ ప్రాధాన్యం డి) ఏదికాదు

3. **సంస్కృత భాషలో లింగ ప్రాధాన్యం దేన్ని అనుసరించి నిర్ణయిస్తారు?**

ఎ) అర్థ ప్రాధాన్యం బి) శబ్దార్థ ప్రాధాన్యం సి) శబ్ద ప్రాధాన్యం డి) ఏదికాదు

4. **ఈ క్రింది వాటిలో పురుషార్థ బోధకశబ్ద మైనా నంపుసక లింగం ఏది?**

ఎ) దార బి) మిత్రుడు సి) సర్వతము డి) వృక్షము

5. **'పర్వతము' నపుంసకార్థ మైనా శబ్దాన్ని అనుసరించేది ఏ లింగం?**

ఎ) స్త్రీ లింగం బి) నపుంసక లింగం సి) పుంలింగం డి) ఏదీకాదు

6. **'ధీరుడు' ఏ లింగానికి సంబంధించింది?**

ఎ) స్త్రీ లింగం బి) పుంలింగం సి) నపుంసక లింగం డి) ఏదీకాదు

7. **దార నపుంసక లింగ శబ్దమైనా అర్థ ప్రాధాన్యాన్ని అనుసరించి ఏ లింగం?**

ఎ) స్త్రీ లింగం బి) పుంలింగం సి) 122 డి)నపుంసక లింగం

**జవాబులు**

1. బి 2. బి 3. సి 4. బి 5. సి 6. బి 7. ఎ

# (4 –6) విభక్తులు – ప్రాక్టీస్ బిట్స్

1. **విభక్తులు ఎన్ని?**

ఎ) ఏడు బి) ఎనిమిది సి) ఆరు డి) తొమ్మిది

2. **విభక్తులు దేనితో అన్వయం కలిగిస్తాయి?**

ఎ) కర్త బి) క్రియ సి) కర్మ డి) విశేషణం

3. **విభక్తులకు మరోపేరు?**

ఎ) ప్రత్యయాలు బి) ఉప విభక్తులు సి) కారకాలు డి) నామ వాచకాలు

4. **ప్రథమా విభక్తి దేనికి చివర చేరుతుంది?**

ఎ) సర్వనామం బి) నామ వాచకం సి) విధేయ విశేషణం డి) పైవన్నీ

5. **ఈ క్రింది వాటిలో విధేయ విశేషణం ఏది?**

ఎ) గోవు బి) రాముడు సి) ధన్యము డి) అతడు

6. కర్మ పదం జడ వాచకమైతే దాని చివర ఏ విభక్తి చేరుతుంది?

ఎ) తృతీయ　బి) ప్రథమా　సి) షష్ఠి　డి) చతుర్థి

7. నిన్,నున్, కూర్చి, గురించి ఏ విభక్తి ప్రత్యయాలు?

ఎ) ప్రథమా　బి) తృతీయ　సి) ద్వితీయ　డి) చతుర్థి

8. కర్తర్థక వాక్యంలో వచ్చే ప్రత్యయం ఏది?

ఎ) తోడు　బి) చేత　సి) కొఱకు　డి) వలన

9. ఏ అర్థంలో 'తోడు' పత్యయం చేరుతుంది?

ఎ) భావార్థం　బి) కారణార్థం　సి) సహర్థం　డి) త్యాగార్థం

10. సంప్రదానం లో వచ్చే విభక్తి ప్రత్యయం ఏది?

ఎ) ద్వితీయ　బి) ప్రథమా　సి) చతుర్థి　డి) పంచమా

11. భయ, అపాయ, పరాజయ, జుగుప్సార్థాల్లో వచ్చే విభక్తి ప్రత్యయం ఏది?

ఎ) కంటే　బి) వలన　సి) కొఱకు　డి) యొక్క

12. 'ఘటమందు జలమున్నది' – ఈ వాక్యం లోని విభక్తి?

ఎ) సప్తమా　బి) తృతీయా　సి) ప్రథమ　డి) చతుర్థీ

13. పూర్వము, ఉత్తరము, అన్యము మొదలైన అర్థాలు వచ్చినపుడు ఏ విభక్తి ప్రత్యయం చేరుతుంది?

ఎ) కొఱకు　బి) వలన　సి) కంటే　డి) పట్టి

14. సంబంధాన్ని తెలిపే సందర్భంలో చేరే విభక్తి ప్రత్యయం ఏది?

ఎ) అందు　బి) యొక్క　సి) చేత　డి) కొఱకు

15. లోపల ప్రత్యయం ఏ సందర్భంలో చేరుతుంది?

ఎ) వస్తువులను కలిపే సందర్భం　బి) కాలాన్ని సూచించేపుడు

సి) వస్తువులను వేరు చేసే సందర్భం　డి) సంబంధాన్ని తెలిపే సందర్భం

16. ఈ క్రింది వాటిలో ఔప విభక్తులేవి?

ఎ) ఇ – టి – ఉ　బి) ఇ – తి – మ　సి) ఇ – టి – తె　డి) ఇ – ఉ – అ

**జవాబులు**

1. బి 2. బి 3. సి 4. డి 5. సి 6. బి 7. సి 8. బి 9. సి 10. సి 11. బి 12. ఎ 13. సి 14. బి 15. సి 16. సి

# (4 – 7) విరామ చిహ్నాలు – ప్రాక్టీస్ బిట్స్

1. **తెలుగుభాషలో విరామ చిహ్నాలు ఏ భాషాప్రభావం వల్ల వచ్చాయి?**

   ఎ) ఫ్రెంచి   బి) ఇంగ్లీష్   సి) హిందీ   డి) లాటిన్

2. **వాక్యంలో ఏదైనా మాటలోపించిన చోట మొదటగాని, చివరగాని సూచించేగుర్తు ఏది?**

   ఎ) .   బి);   సి) ....   డి) !

3. **ఈ క్రింది వాటిలో వాక్యాంత బిందువు ఏది?**

   ఎ) కామా   బి) సెమికొలన్   సి) ఫుల్ స్టాప్   డి) కోలన్‌డాష్

4. **వాక్యంలో పదాన్నిగాని, అక్షరాన్ని గాని ప్రత్యేకంచి సూచించేగుర్తు**

   ఎ) వాక్యాంత బిందువు   బి) కిందగీత

   సి) పొట్టి గీత   డి) జంట నిలువు గీతలు

5. **ఉదాహరణను సూచించేగుర్తు?**

   ఎ) –   బి) :   సి)।।   డి) ;

6. **జంట నిలువు గీతలు (।।) ఎక్కడ ఉపయోగిస్తారు?**

   ఎ) వాక్యం కింద పట్టిక ఇచ్చేపుడు   బి) ఉదాహరణ సూచించే గుర్తు

   సి) పదాన్ని సంక్షిప్తంగా రాసి చివర చేర్చే గుర్తు   డి) పదాన్ని ప్రత్యేకంగా చూపించేపుడు

7. **(।।) అనే గుర్తుకు గల పేరు?**

   ఎ) రాగ చిహ్నం   బి) ఇబిడ్   సి) జంట నిలువుగీతలుడి) కొటేషన్

8. **పాత్రల మాటలను సూచించే గుర్తును ఏమంటారు?**

   ఎ) కుండలీకరణం   బి) నక్షత్ర చిహ్నం   సి) జంట ఉల్లేఖన చిహ్నాలు   డి) బంధన చిహ్నం

9. **’1’ రాగ చిహ్నందేన్ని సూచిస్తుంది?**

   ఎ) ఉదాహరణను   బి) విరామాన్ని   సి) సదరు చిహ్నం   డి) ఆశ్చార్యాన్ని

10. **ముఖ్యమైంది అని సూచించేగుర్తు**

    ఎ) బంధన చిహ్నం   బి) నక్షత్ర చిహ్నం   సి) ఒంటి ఉల్లేఖన చిహ్నం   డి)   అనంకరణ చిహ్నం

**జవాబులు**

1. బి   2. సి   3. సి   4. బి   5. బి   6. సి   7. బి   8. సి   9. డి   10. బి

# (4 – 8) సంధులు – ప్రాక్టీస్ బిట్స్

1. పూర్వపరస్వరంబులకు పరస్వరం బేకాదేశమగునుటను ఏమంటారు?

   ఎ) సమాసము బి) సంధి సి) సవర్ణము డి) అలంకారము

2. ఒకే స్థాన కరణ ప్రయత్నంలో ఉత్పత్తి అయ్యే అక్షరాలను ఏమంటారు?

   ఎ) గుణాలు బి) వృద్ధులు సి) సవర్ణాలు డి) స్వరాలు

3. పితౄణము పదాన్ని విడదీసి రాస్తే

   ఎ) పిత్రా+ఋణం బి) పితృ +ఋణం సి) పితృ +రుణం డి) పితృః +ఋణము

4. అత్యంత పదాన్ని విడదీసి రాస్తే

   ఎ) అత్య + అంత బి) అత + యంత సి) అత్య + ఆంత డి) అతి + అంత

5. 'ఏ – ఓ – అర్' లను ఏమంటారు?

   ఎ) వృద్ధులు బి) గుణాలు సి) యణ్ణులు డి)త్రికాలు

6. ఈ క్రింది వాటిలో వృద్ధులు ఏవి?

   ఎ) ఆ – ఈ బి) ఏఐ సి) ఐ ఔ డి)ఓ ఔ

7. ఏకైక పదం ఏ సంధి?

   ఎ) గుణసంధి బి) వృద్ధిసంధి సి) యణాదేశ సంధి డి) సవర్ణదీర్ఘ సంధి

8. 'య – వ – ర' లను ఏమంటారు?

   ఎ) యణ్ణులు బి) వృద్ధులు సి) గుణాలు డి) ఇక్కులు

9. 'హింద్వార్యులు' పదం ఏసంధి?

   ఎ) గుణ సంధి బి) వృద్ధి సంధి సి) యణాదేశ సంధి డి) సవర్ణదీర్ఘ సంధి

10. 'వాఙ్మ..యవము' పదాన్ని విడదీసి రాస్తే

    ఎ) వాక్కు + మయము బి) వాగ్ + మయము
    
    సి) వాజ.. + మయము డి) వాక్ +మయము

11. రెండు అచ్చుల మధ్య సంధి జరుగనపుడు వచ్చే కార్యం ఏది?

    ఎ) వైకల్పికం బి) నిత్యం సి) యడాగమము డి) నుగాగమము

12. పదాంతంలోని 'క – చ – ట – త – ప' లకు 'న – మ' అనునాసికాలు పరమైతే వచ్చే సంధిని ఏమంటారు?

    ఎ) యణాదేశ సంధి బి) అనునాసిక సంధి సి) జశ్త్వ సంధి డి) గుణసంధి

13. స కారత వర్గానికి చ కార, చవర్గాక్షరాలు పరంగా వస్తే వరుసగా శకార చవర్గాక్షరాలే వచ్చే సంధిని ఏమంటారు?

    ఎ) జశ్త్వ సంధి బి) శ్చుత్వసంధి సి) విసర్గ సంధి డి) ష్టుత్వసంధి

14. **ఉత్తునకు అచ్చు పరంబగునపుడు సంధి**

ఎ) వైకల్పికము బి) నిత్యం సి) బహుళం డి) యడాగమం

15. **ఇత్తునకు అచ్చు పరంబగునపుడు సంధి**

ఎ) యడాగమం బి) బహుళం సి) వైకల్పికం డి) నిత్యం

16. **ఇ – ఉ – ఋ లకు అసవర్ణము లైన అచ్చులు పరమగునపుడు జరిగే సంధి**

ఎ) గుణ సంధి బి) యణాదేశ సంధి సి) జశ్త్వ సంధి డి) శ్చుత్వ సంధి

17. **ఒక +ఒక కలిస్తే వచ్చే పదం**

ఎ) ఒకొక బి) ఒక్కొక సి) ఒకయొక డి) ఒకానొక

18. **ఈ క్రింది వాటిలో ద్విరుక్తటకార సంధి పదాలు**

ఎ) కుట్టుసురు బి) చిట్టెలుక సి) కట్టెదరు డి) పైవన్నీ

19. **త్రికము మీది అసంయుక్త హల్లునకు ద్విత్వము?**

ఎ) ఆదేశం బి) బహుళం సి) ఏకాదేశం డి) వైకల్పికం

20. **ఒకే పదాన్ని రెండు సార్లు ఉచ్ఛరించినపుడు రెండొసారి ఉచ్ఛరించినదాన్ని ఏమంటారు?**

ఎ) పునరుక్తి బి) ప్లుతం సి) ఆమ్రేడితం డి) ద్విరుక్తం

21. **'నెమ్మనము' పదాన్ని విడదీసి రాస్తే?**

ఎ) నెఱ + మనము బి) నెమ్మి + మనము సి) నెమ్ము + మనము డి) నే + మనము

22. **కర్మధారయ యందలి పేదాది శబ్దాలకు 'ఆట' శబ్దము పరమగునపుడు**

ఎ) టుగాగమంబగు బి) రుగాగమంబగు సి) నుగాగమంబగు డి) దుగాగమంబగు

23. **'మా +అత్త' పదాన్ని సంధి చేసి రాస్తే**

ఎ) మాయత్త బి) మా అత్త సి) మాయ యత్త డి) మాయఅత్త

24. **మీగడ పదాన్ని విడదీసిరాస్తే**

ఎ) మీ + కడ బి) మీదు + కడ సి) మీదు + గడ డి) మీ + గడ

25. **'పది +తొమ్మిది' పదాలను సంధి చేసి రాస్తే**

ఎ) పది తొమ్మిది బి) పది దొమ్మిది సి) పందొమ్మిది డి) తొమ్మిది పది

**జవాబులు**

1. బి 2. సి 3. బి 4. డి 5. బి 6. సి 7. బి 8. ఎ 9. సి 10. డి
11. సి 12. బి 13. బి 14. బి 15. సి 16. బి 17. డి 18. డి 19. బి 20. సి
21. ఎ 22. బి 23. ఎ 24. బి 25. సి

# (4 – 9) సమాసాలు – ప్రాక్టీస్ బిట్స్

1. **సమాసం అంటే?**

ఎ) పూర్వ సరస్వరాల కలయిక  బి) బహువచనం
సి) రెండు విభిన్న పదాలు ఏక పదంగా కలయిక  డి) విభిన్న పదాలు

2. **సమాసాలు దేన్ని అను సరించి ఏర్పడతాయి?**

ఎ) అర్థాన్ని బట్టి  బి) శబ్దాన్ని బట్టి  సి) శబ్దార్థాలను బట్టి  డి) స్వతంత్రంగా

3. **సమాసంలో పదాల మధ్య సంబందాన్ని స్పష్టపరచేవి?**

ఎ) ప్రత్యయం  బి) విగ్రహవాక్యం  సి) విభక్తి  డి) అర్థభేదం

4. **సమాసంలో మొదటి పదాన్ని ఏమంటారు?**

ఎ) ఉత్తర పదం  బి) తటస్థ పదం  సి) పూర్వపదం  డి) పూర్వోత్తర పదం

5. **శబ్దాన్ని అనుసరించి ఏర్పడే సమాసాలు ఎన్ని?**

ఎ) రెండు  బి) మూడు  సి) నాలుగు  డి) ఐదు

6. **కేవల సంస్క ృత పదాలతో ఏర్పడేసమాసాన్ని ఏమంటారు?**

ఎ) సాధ్యము  బి) మిశ్రమం  సి) ఆచ్ఛికం  డి) సిద్ధము

7. **తత్యమ పదాలతో ఏర్పడే సమాసాన్ని ఏమంటారు?**

ఎ) సిద్ధం  బి) సాధ్యం  సి) మిశ్రమం  డి) ఆచ్ఛికం

8. **'తటా కోదకము' పదం ఏ సమాసం?**

ఎ) సాధ్యము  బి) మిశ్రమం  సి) సిద్ధము  డి) ఆచ్ఛికం

9. **'రాజునాజ్ఞ' పదం ఏ సమాసం?**

ఎ) సిద్ధము  బి) సాధ్యము  సి) మిశ్రమం  డి) ఆచ్ఛికం

10. **'సిరివల్లభుడు' పదం ఏ సమాసం?**

ఎ) సాధ్య సమాసం  బి) ఆచ్ఛిక సమాసం  సి) మిశ్ర సమాసం  డి) సిద్ధ సమాసం

11. **ఉత్తర పద ప్రాధాన్యం గల సమాసం పేరు?**

ఎ) కర్మ ధారయం  బి) తత్పురుష  సి) ద్వంద్వము  డి) బహుప్రీహి

12. **అర్థాన్ని బట్టి సమాసాలు ఎన్ని విధాలు?**

ఎ) ఐదు  బి) నాలుగు  సి) ఆరు  డి) ఏడు

13. **విశేషణ విశేష్యాలతో ఏర్పడే సమాసం ఏది?**

ఎ) తత్పురుష  బి) కర్మధారయం  సి) వ్యధికరణం  డి) ద్విగువు

14. **సంఖ్యావాచకం పూర్వ పదంగా ఉన్న సమాసం ఏది?**

ఎ) ద్వంద్వము బి) తత్పురుష సి) బహువ్రీహి డి) ద్విగువు

**15. సమాసంలో మొదటి పదం నామవాచకంగా, రెండొపదం విశేషంగా వచ్చే సమాసం పేరు?**

ఎ) విశేషణోత్తర పదకర్మధారయం బి) ఉపమాన పూర్వపదకర్మధారయం

సి) విశేషణ పూర్వపదకర్మధారయం డి) ఉపమాన ఉత్తరపదకర్మధారయం

**16. విగ్రహవాక్యంలో 'అందు' ప్రత్యయం వచ్చే తత్పురుషం ఏది?**

ఎ) ద్వితీయా బి) తృతీయా సి) సప్తమ డి) పంచమీ

**17. 'శీతోష్ణాలు' పదం ఏ సమాసం?**

ఎ) విశేషణ పూర్వపద కర్మధారయం బి) విశేషణోత్తర పదకర్మధారయం

సి) విశేషణోభయ పదకర్మధారయం డి) ఉపమాన పూర్వపదకర్మధారయం

**18. 'పద్మముఖి' పదం ఏ సమాసం?**

ఎ) ఉపమానోత్తర పదకర్మధారయం బి) ఉపమాన పూర్వపదకర్మధారయం

సి) విశేషణోత్తర పదకర్మధారయం డి) బహువ్రీహి

**19. అన్య పదప్రాధాన్యం గల సమాసం ఏది?**

ఎ) ద్విగువు బి) ద్వంద్వము

సి) బహువ్రీహి డి) విశేషణోత్తర పదకర్మధారయం

**20. 'ప్రతిదినం' పదం ఏ సమాసం?**

ఎ) అవ్యయిభావం బి) ద్వంద్వము

సి) విశేషణ పూర్వపదకర్మధారయం డి) ఉపమాన పూర్వపద కర్మధారయం

**21. కమలనాభుడు పదం ఏ సమాసం?**

ఎ) తత్పురుష బి) బహువ్రీహి

సి) ఉపమాన పూర్వపదం డి) ఉపమానోత్తర పదకర్మధారయం

**జవాబులు**

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1. సి | 2. సి | 3. బి | 4. సి | 5. బి | 6. డి | 7. బి | 8. సి |
| 9. బి | 10. సి | 11. బి | 12. సి | 13. బి | 14. డి | 15. ఎ | 16. సి |
| 17. సి | 18. బి | 19. సి | 20. ఎ | 21. బి | | | |

# (4 – 10) ప్రకృతి – వికృతిలు – ప్రాక్టీస్ బిట్స్

1. **భాషా పరంగా ప్రకృతులు అంటే?**

   ఎ) తద్భవాలు బి) సంస్కృత పదాలు సి) ప్రాకృతాలు డి) దేశ్యాలు

2. **వికృతులు అంటే?**

   ఎ) తత్సమాలు బి) తద్భవాలు సి) ప్రాకృతాలు డి) గ్రామ్యాలు

3. **'యోధు' డు పదానికి వికృతి ఏది?**

   ఎ) వీరుడు బి) జోదు సి) జోదుడు డి) యోద్ధ

4. **చంద్రుడు పదానికి వికృతి ఏది?**

   ఎ) చందమామ బి) సెందురుడు సి) చందురుడు డి) సూర్యుడు

5. **నెయ్యము పదానికి ప్రకృతి?**

   ఎ) నేస్తము బి) స్నేహము సి) మైత్రి డి) మిత్రుడు

6. **'ఓగికము' పదానికి ప్రకృతి ఏది?**

   ఎ) అన్నము బి) భోజనము సి) భుక్తి డి) ఆహరము

7. **కంఠము పదానికి వికృతి ఏది?**

   ఎ) మెడ బి) గొంతు సి) స్వరము డి) కరము

8. **సంద్రము పదానికి ప్రకృతి ఏది?**

   ఎ) సాగరము బి) వారధి సి) జలనిధి డి) సముద్రము

9. **'విద్దియ' పదానికి ప్రకృతి ఏది?**

   ఎ) విజ్జె బి) విద్య సి) విధ్య డి) విజ్జే

10. **పద్యము పదానికి వికృతి ఏది?**

    ఎ) పజ్జెము బి) పద్దెము సి) పద్దియము డి) పథ్యము

**జవాబులు**

1. బి 2. సి 3. బి 4. సి 5. బి 6. డి 7. బి 8. డి
9. బి 10. సి

# (4 – 11) వ్యతిరేక పదాలు – ప్రాక్టీస్ బిట్స్

1. 'దానవులు' పదానికి వ్యతిరేక పదం ఏది?

   ఎ) రాక్షసులు బి) మానవులు సి) గంధర్వులు డి) కిన్నెరులు

2. 'విజయము' పదానికి వ్యతిరేక పదం ఏది?

   ఎ) జయం బి) గెలుపు సి) అపజయం డి) అవిజయం

3. 'గమ్యము' పదానికి వ్యతిరేక పదం ఏది?

   ఎ) గమనం బి) ఆగమనం సి) ఆగమం డి) ఆగమ్యం

4. నాగరికతకు వ్యతిరేక పదం ఏది?

   ఎ) నగరీకరణం బి) అ నాగరికత సి) సు నాగరికత డి) కు నాగరికత

5. సుమతి పదానికి వ్యతిరేక పదం ఏది?

   ఎ) దుర్మతి బి) వ సుమతి సి) అ సుమతి డి) కుమతి

**జవాబులు**

1. బి 2. సి 3. డి 4. బి 5. డి

# (4 – 12) నానార్థాలు – ప్రాక్టీస్ బిట్స్

1. నానార్థాలు అంటే ఏమిటి?

   ఎ) ఒకే అర్థాన్నిచ్చే వేరు వేరు పదాలు బి) ఒకే పదానికి ఉన్న అనేకార్థాలు

   సి) ఒకే పదానికి 'పుట్టు' పూర్వోత్తరాలు డి) ఒకే పదానికి వ్యతిరేక పదాలు

2. రాజు పదానికి నానార్థాలు ఏవి?

   ఎ) రాజు,పాలకుడు బి) రాజు, రక్షకుడు

   సి) క్షత్రియుడు, ప్రభువు, చంద్రుడు డి) పాలకుడు, ఆధిపతి

3. పితామహుడు పదానికి నానార్థాలు ఏవి?

   ఎ) బ్రహ్మ, తండ్రి బి) బ్రహ్మ,తాత సి) తాత,ముత్తాత డి) బ్రహ్మ, విష్ణువు

4. వంశము పదానికి నానార్థాలు ఏవి?

   ఎ) కులము, మతము బి) మొలక, వెదురు

   సి) కులము, వెదురు, పిల్లనగ్రోవి డి) కులము, గోత్రము

5. సుధ పదానికి నానార్థాలు ఏవి?

   ఎ) అమృతం, సున్నం బి) నేయి, తెనె

   సి) అమృతం, నేయి డి) అమృతం , పాలు

6. **'ధ్వని' నానార్థాలు ఏవి?**

ఎ) దిక్కు, శబ్దం　బి) శబ్దం, వ్యంశ్యం　సి) దిశ, దెస　డి) స్వర్గం, తరంగం

7. **'కళ్యాణం' పదానికి నానార్థాలు ఏవి?**

ఎ) పెళ్లి　బి) శుభం　సి) మంగళం　డి) పైవన్నీ

8. **విషయం పదానికి నానార్థాలు ఏవి?**

ఎ) సంగ్రహం, సంక్షిప్తం　బి) దేశం, వస్తువు, సమాచారం

సి) సమాచారం, పరిజ్ఞానం　డి) సంగతి, సమాచారం

**జవాబులు**

1. బి 2. సి 3. బి 4. సి 5. డి 6. బి 7. డి 8. బి

# (4 – 13) వ్యుత్పత్త్యర్థాలు – ప్రాక్టీస్ బిట్స్

1. **వ్యుత్పత్త్యర్థం అంటే ఏమిటి?**

ఎ) పదానికి అర్థం　బి) పదానికి మూలం　సి) పదానికి నానార్థం　డి) పదానికి పర్యాయపదం

2. **వ్యుత్పత్త్యర్థాల ప్రయోజనం ఏమిటి?**

ఎ) భాషా సంపద పెంపు　బి) పదాల మూలం

సి) పదం పుట్టు పూర్వోత్తరాలు　డి) పైవన్నీ

3. **అమరులు పదానికి వ్యుత్పత్తి అర్థం ఏది?**

ఎ) అమరం రానివారు　బి) అర మరలు లేనివారు

సి) మరణం లేనివారు　డి) మరలు తెలియని వారు

4. **'కంఠీరవము' అనగా వ్యుత్పత్తి ఏది?**

ఎ) కంఠమందు విషము గలది　బి) కంఠమందు ఆభరణం గలది

సి) కంఠమందు భాషగలది　డి) కంఠమందు శబ్దము గలది.

5. **దైత్యులు పదానికి వ్యుత్పత్తి ఏది?**

ఎ) ద్విజులు　బి) దితి యొక్క కుమారులు

సి) దేవతలు　డి) సురలు

6. **పుత్రుడు పదానికి వ్యుత్పత్తి ఏది?**

ఎ) పితృలోక వారసుడు　బి) పున్నామ నరకానికి పంపేవాడు

సి) పున్నామ నరక రక్షకుడు　డి) వంశానికి వారసుడు

7. **పద్మభవుడు పదానికి వ్యుత్పత్తి ఏది?**

ఎ) పద్మం నాభిలో ఉన్న వాడు బి) పద్మం నుంచి పుట్టిన వాడు

సి) పద్మం అలంకారంగా కలవాడు డి) పద్మాన్ని వికసింపజేసేవాడు.

8. **మానవుడు పదానికి వ్యుత్పత్తి ఏది?**

ఎ) భూలోక వాసి బి) జరామరణాలున్న వాడు.

సి) మనువు వల్ల పుట్టినవాడు డి) మనసుతో ఆలోచించేవాడు.

**జవాబులు**

1. బి 2. డి 3. సి 4. డి 5. బి 6. సి 7. బి 8. సి

# (4 – 13) పొడుపుకథలు – ప్రాక్టీస్ బిట్స్

1. **పొడుపుకథ అంటే ఏమిటి?**

ఎ) నిగూఢార్థం కలదిబి) జ్ఞాన దాయకమైంది సి) మనసుకు హత్తుకొనేది డి) పైవన్నీ

2. **పొడుపు కథ లక్షణం ఏమిటి?**

ఎ) కొండంత భావాన్ని గోరంతలో చెప్పేది బి) తికమక పెట్టేది సి) మానసిక ఆనందం కలిగించేది డి) పైవన్నీ

3. **పొడుపు కథకు మరోపేరు?**

ఎ) సామెత బి) జాతీయం సి) ప్రహేళిక డి) నానుడి

4. **ఏడు బారలమాను వంగి నీళ్లు త్రాగుతుంది ఏమిటి?**

ఎ) కొబ్బరి చెట్టు బి) తాటి చెట్టు సి) ఏతాము డి) ఒంటె

5. **అందడు, ఆగడు, అరగడు ఎవరాతడు?**

ఎ) చంద్రుడు బి) సూర్యుడు సి) శివుడు డి) నక్షత్రం

6. **అక్కా చెల్లెళ్లు ఏడుస్తారు. ఐతే దగ్గరకు చేరలేరు.**

ఎ) కాళ్లు బి) చేతులు సి) కళ్లు డి) చెవులు

7. **పొడుపు కథల్లో కనిపించే అలంకారం ఏది?**

ఎ) ఉపమా బి) రూపకం సి) అతిశయోక్తి డి) రూపకాతిశయోక్తి

8. **ఒళ్లంతా కళ్లుంటాయి. కాని ఇంద్రుడు కాడు, మెడనల్లగా ఉంటుంది, కాని శివుడు కాడు, పాములను పట్టి చంపుతుంది. గరత్మంతుడు కాదు.**

ఎ) ఇంద్రుడు బి) శివుడు సి) నెమలి డి) గరుత్మంతుడు

9. ఆరు కాళ్లున్నాయి. కాని తుమ్మెదకాదు. తొండం ఉంటుంది. దోమ కాదు రెక్కలుంటాయి. కాని పక్షి కాదు. ఏమిటది?

ఎ) తుమ్మెద బి) ఈగ సి) పక్షి డి) దోమ

10. నెత్తిమీద రాయి. నోట్లో వేలు. ఏమిటి దీని అర్థం?

ఎ) కంఠహారం బి) వడ్డాణం సి) ఉంగరం డి) నాగరం

**జవాబులు**

1. డి 2. డి 3. సి 4. సి 5. బి 6. సి 7. డి 8. సి 9. బి 10. సి

# (4 – 14) సామెతలు – ప్రాక్టీస్‌బిట్స్

1. 'సామెత' అనే పదం ఏ పదం నుంచి పుట్టింది?

ఎ) సమత బి) సామ్యత సి) సౌమ్యత డి) సమీప్యత

2. 'సామెత' అంటే అర్థం ఏమిటి?

ఎ) దృష్టాంతం బి) సామ్యం సి) సాటిలేని డి) పోలిక

3. సామెత లక్షణాలు?

ఎ) జీవితానుభవసారం బి) సంక్షిప్తత సి) బహుళ ప్రచారం డి) పైవన్నీ

4. కాకిపిల్ల కాకికి ముద్దు ఇది ఏమిటి?

ఎ) జాతీయం బి) సామెత సి) నుడికారం డి) పొడుపుకథ

5. ఇంట్లో ఈగలమెత. బయట ఏ మోత?

ఎ) వాహనాల మోత బి) బస్తాల మోత సి) పల్లకీల మోత డి) అంబారీ మోత

6. హనుమంతుడు ముందు కుప్పి గంతులా? ఇదొక

ఎ) జాతీయం బి) నుడికారం సి) పొడుపుకథ డి) సామెత

7. సామెతను సంస్కృతంలో ఏమంటారు?

ఎ) సౌమ్యత బి) సామ్యత సి) అసమానత డి) సమత

8. తెలుగు లో ఏ కవి పద్య పంక్తులు సామెతలుగా ప్రసిద్ధికెక్కాయి?

ఎ) తిక్కన బి) శ్రీ నాథుడు సి) వేమన డి) శ్రీశ్రీ

9. 'అంగట్లో అన్నీ ఉన్నా, అల్లుడి నోట్లో శని ఉన్నట్టు' ఇదొక ప్రసిద్ధమైన

ఎ) జాతీయం బి) సామెత సి) పలుకుబడి డి) నుడికారం

10. నా చేతి మాత్ర, వైకుంఠ యాత్ర ఇదొక

ఎ) పలుకుబడి బి) జాతీయం సి) సామెత డి) నుడికారం

**జవాబులు**

1. బి 2. ఎ 3. డి 4. బి 5. సి 6. డి 7. బి 8. సి 9. బి 10. సి

# (4 – 15) జాతీయాలు – పద బంధాలు – ప్రాక్టీస్ బిట్స్

**1. జాతీయాల లక్షణాలు ఏంటి?**

ఎ) స్పష్టత బి) జాతి సంపద సి) సజీవమైన భావ వ్యక్తీకరణడి) పైవన్నీ

**2. జాతీయానికి పర్యాయపదాలు ఏంటి?**

ఎ) పలుకుబడి బి) నుడికారం సి) పదబంధం డి) పైవన్నీ

**3. 'వీడ్కోలు చెప్పు' – అనే దానికి సరైన జాతీయం ఏది?**

ఎ) సెలవు బి) వెళ్లిరండి సి) సలాంకొట్టు డి) నమస్కారం

**4. సమయానుకూలంగా మాటలు మార్చే వాణ్ణి ఏమంటారు?**

ఎ) గోడమీద పిల్లి బి) గూరు కింద బల్లి సి) సాలీడు డి) ఊసరవెల్లి

**5. పిల్లలూ, పెద్దలూ అందరూ అనే అర్థంలో వాడే జాతీయం ఏది?**

ఎ) పెద్దలూ, పిల్లలూ బి) ఆబాలగోపాలం సి) పిల్లలూ పెద్దలూ డి) పిల్లాజెల్లా

**6. సభకు విపరీతంగా జనం వచ్చారనే అర్థంలో వాడే జాతీయం ఏది?**

ఎ) ఎక్కువ రద్దీగా బి) లారీల కొద్దీ

సి) ఇసుకవేస్తే రాలనంత డి) నక్షత్రాలు నిండినట్టు

**7. దీపం ఆరిపోయింది – అనడానికి వాడే జాతీయం ఏదీ?**

ఎ) కొడి గట్టింది బి) కొండెక్కింది సి) మసకబారింది డి) ఆరిపోయింది

**8. వాస్తవ విరుద్ధంగా ఆలోచించే దాన్ని ఏమంటారు?**

ఎ) లోక విరుద్ధం బి) లోకాతీతం సి) నేల విడిచిన సాము డి) కలలు కనడం

**9. సంసారాలు కూల దోసేవాణ్ణి ఏమంటారు?**

ఎ) చిచ్చు పెట్టేవాడు బి) తగవులు పెట్టేవాడు

సి) కొంపలు వేసేవాడు డి) కొంపలు కూల్చేవాడు

**10. మొదట విర్రవీగి, తరువాత చప్పబడే స్థితిని ఏమంటారు?**

ఎ) ఆరంభ డాంభికం బి) ఆరంభ శూరత్వం

సి) చివరికి నీరసం డి) ఆద్యంత శూరత్వం

**11. కొంచెమైనా లేదని చెప్పడానికి వాడే జాతీయం ఏది?**

ఎ) పెసర గింజంత బి) మినప గింజంత

సి) ఆల గింజంత డి) నిమ్మకాయంత

12. సమర్థతలేకున్నా, ఢాంభికాలు పలికే వాణ్ణి ఏమంటారు?

ఎ) బృహన్నలు బి) ఉత్తర కుమారుడు సి) సైంధవుడు డి) దుశ్శాసనుడు

13. పిల్లలపై తల్లి దండ్రుల ప్రేమను చెప్పేందుకు ఏ జాతీయాన్ని ఉపయోగిస్తారు?

ఎ) కడుపుకోత బి) కడుపు మంట సి) కడుపు తీపి డి) కడుపు నొప్పి

14. పేదరికంలో పుట్టినా, గొప్ప ప్రతిభతో రాణించే వ్యక్తిని ఏ జాతీయంతో పోల్చి చెపుతారు?

ఎ) అజ్ఞాత ప్రతిభుడు బి) మట్టిలో మాణిక్యం

సి) బురదలో వజ్రం డి) బూడిదలో పన్నీరు

15. రహస్య ఒప్పందాలతో జరిగే అవకతవకలను ఏ జాతీయంతో పిలుస్తారు?

ఎ) రహస్య కోణం బి) కుంభకోణం సి) అవినీతి కోణం డి) గూడుపు రాణి

16. మనసులో బాధ లేకున్నా పైకి కన్నీరు కారుస్తూ నటించే స్థితిని ఏమంటారు?

ఎ) కపటనటన బి) మేకవన్నెపులి సి) మొసలి కన్నీరు డి) ఆషాఢ భూతి

17. చేసిన పనంతా వ్యర్థమైనపుడు వాడే జాతీయం ఏది?

ఎ) చెరుకులో పోసిన పాలు బి) వ్యర్థప్రయత్నం

సి) వృధా ప్రయాస డి) బూడిదలో పోసిన పన్నీరు

18. చేసిన తప్పుకు దుష్ఫలితాన్ని అనుభవిస్తూ గుంభనంగా ఉండే వ్యక్తిని ఏమంటారు?

ఎ) ముసుగు దొంగ బి) బురఖా వీరుడు సి) తేలు కుట్టిన దొంగ డి) నిండుకుండ

19. సడలని పట్టుదలను ఏమంటారు?

ఎ) కుస్తీ పట్టు బి) మొసలి పట్టు సి) కంచిపట్టు డి) భల్లాకపు పట్టు

20. ఎంతకూ తెగని వ్యవహారాని ఏమంటారు?

ఎ) రామ రావణ యుద్ధం బి) భీమ దుర్యోధనుల యుద్ధం

సి) రావణ కాష్ఠం డి) ఎడ తెగని వ్యవహారం

**జవాబులు**

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1. డి | 2. డి | 3. సి | 4. డి | 5. బి | 6. సి | 7. బి | 8. సి | 9. డి | 10. బి |
| 11. సి | 12. బి | 13. సి | 14. బి | 15. బి | 16. సి | 17. డి | 18. సి | 19. డి | 20. సి |

# (4 – 16) ఛందస్సు – ప్రాక్టీస్ బిట్స్

1. **ఛందస్సులో గురువులు ఏవి?**

   ఎ) దీర్ఘాక్షరాలు బి) ద్విత్వాక్షరాలకు ముందున్న అక్షరాలు

   సి) సంయుక్తాక్షరాలకు ముందున్న అక్షరాలు డి) పైవన్నీ.

2. **లఘువులు ఏవి?**

   ఎ) హ్రస్వాక్షరాలు బి) దీర్ఘంలేని ద్విత్వ సంయుక్తాక్షరాలు

   సి) కత్రువసుడితో కూడిన అక్షరాలు డి) పైవన్నీ

3. **యతి అంటే ఏమిటి?**

   ఎ) పద్య పాదంలో మొదటి అక్షరం బి) పద్యపాదంలో రెండో అక్షరం

   సి) పాదం మధయలో నిర్ణీతాక్షరం డి) పాదం చివరి అక్షరం

4. **ప్రాసాక్షరం అంటే?**

   ఎ) పద్య పాదంలో మొదటి అక్షరం బి) పద్య పాదంలో రెండో అక్షరం

   సి) పద్య పాదంలో నిర్ణీతాక్షరం డి) పాదంలో చివరి అక్షరం

5. **తేటగీతి లక్షణాలు ఏవి?**

   ఎ) ప్రతి పాదంలో మొదట ఒక ఇంద్రగణం, తరువాత రెండు సూర్యగణాలు, తరువాత రెండు ఇంద్ర గణాలు

   బి) ప్రతి పాదంలో మొదట ఒక సూర్య గణం, తరువాత మూడు ఇంద్ర గణాలు చివర ఒక సూర్య గణం

   సి) ప్రతి పాదంలో మొదట ఒక సూర్య గణం, పిదప రెండింద్రగణాలు, తరువాత రెండు సూర్య గణాలు

   డి) ప్రతి పాదంలో వరుసగా మూడు సూర్యగణాలు, రెండు ఇంద్ర గణాలు

6. **కంద పద్యంలో యతి మైత్రి చెల్లేగణాలు ఏవి?**

   ఎ) ప్రతి పాదంలో మొదటి గణం మొదటి అక్షరం నాల్గవ గణం మొదటి అక్షరం

   బి) రెండు, నాల్గు పాదాల్లో మొదటి గణం మొదటి అక్షరం నాల్గోగణం మొదటి అక్షరం

   సి) ప్రతి పాదంలో మూడవ గణం మొదటి అక్షరం

   డి) ప్రతి పాదంలో రెండవ గణం మొదటి అక్షరం

7. **రెండుమాత్రల కాలంలో ఉచ్ఛరించేదాన్ని ఏమంటారు?**

   ఎ) లఘువు బి) ప్లుతం సి) గురువు డి) దీర్ఘం

8. **మూడు మాత్రల కాలంలో ఉచ్ఛరించేదాన్ని ఏమంటారు?**

   ఎ) ప్లుతం బి) గురువు సి) లఘువు డి) సూర్యగణం

9. మ,స,జ,స,త,త,గ గణాలున్న పదం ఏది?

ఎ) మత్తేభం బి) శార్దూలం సి) ఉత్పలమాల డి) చంపకమాల

10. 'భ,జ,స,నల,గగ' అనే గణాలుండే పద్యమేది?

ఎ) కందము బి) ద్విపద సి) తేటగీతి డి) సీసము

11. ఈ క్రింది వాటిలో జాతులు ఏవి?

ఎ) కందము,సీసము బి) తేటగీతి, ఆటవెలది

సి) కందము,ద్విపద డి) ఆటవెలది,ద్విపద

12. ఈ క్రింది వాటిలో ఉపజాతులు ఏవి?

ఎ) కందము,తేటగీతి,ఆటవెలది బి) ఆటవెలది, ద్విపద,సీసము

సి) కందము,సీసము,ద్విపద డి) సీసము,తేటగీతి,ఆటవెలది

13. స,భ,ర,న,మ,య,వ గణాలున్న పద్యమేది?

ఎ) శార్దూలము బి) మత్తేభము సి) ఉత్పలమాల డి) చంపకమాల

14. మ,స,జ,స,త,త,గ గణాలున్న పద్యమేది?

ఎ) మత్తేభము బి) మత్తకోకిల సి) శార్దూలము డి) చంపకమాల

15. ఏ పద్యానికి చివరలో అనుబంధంగా మరోపద్యం ఉంటుంది?

ఎ) కందము బి) మత్తేభము సి) ఉత్పలమాల డి) సీసము

16. 'దేశభాషలందు తెలుగులెస్స' ఏ పద్యపాదానికి సంబంధించింది?

ఎ) తేటగీతి బి) ఆటవెలది సి) ద్విపద డి) కందము

17. ఇంద్ర గణాలు ఏవి?

ఎ) నగణము,గలము బి) భ – ర తనల

సి) భ – ర – త – నల – నగ – సల డి) భ – జ – స – నల – నగ

18. 'అంబుజోదర దివ్య పాదారవింద' పద్యపాదం ఏ పద్యానికి సంబంధించింది?

ఎ) కందము బి) తేటగీతి సి) ఆటవెలది డి) ద్విపద

19. సూర్యగణాలు ఏవి?

ఎ) నగణము, వగణము బి) నగణము, భగణము

సి) నగణము, హగణము డి) నగణము, రగణము

20. 'నిండుమనంబునవ్యనవనీత సమానసముపల్కుదారుణా' ఇది ఏ పద్యపాదం?

ఎ) మత్తేభము బి) ఉత్పలమాల సి) శార్దూలము డి) కందము

**జవాబులు**

1. డి 2. డి 3. ఎ 4. బి 5. సి 6. బి 7. సి 8. ఎ 9. బి 10. ఎ

11. సి 12. డి 13. బి 14. సి 15. డి 16. బి 17. సి 18. బి 19. సి 20. బి

# (4 –17) అలంకారాలు – ప్రాక్టీస్ బిట్స్

1. **శబ్ద ప్రాధాన్యంగల అలంకారాలను ఏమంటారు?**
   ఎ) అర్థాలంకారాలు బి) శబ్దాలంకారాలు సి) శబ్దార్థాలంకారాలు డి) సారాలంకారాలు
2. **అర్థ ప్రాధాన్యంగల అలంకారాలను ఏమంటారు?**
   ఎ) శబ్దాలంకారాలు బి) శబ్దార్థాలంకారాలు సి) అర్థాలంకారాలు డి) అతిశయోక్తులు
3. **ఉపమేయం, ఉపమానం, సమానధర్మం, ఉపమావాచకం తో కూడిన అలంకారాన్ని ఏమంటారు?**
   ఎ) ఉత్ప్రేక్షాలంకారం బి) పూర్ణోపమాలంకారం సి) ఉపమాలంకారం డి) రూపకం
4. **ఉపమేయ ఉపమానాలకు సంబంధాన్ని చెప్పే అంశాన్ని ఏమంటారు?**
   ఎ) సమానధర్మం బి) ఉపమేయం సి) ఉపమానం డి) ఉపమావాచకం
5. **విశేషాన్ని సామాన్యంతోగాని, సామాన్యాన్ని విశేషంతోగాని సమర్థించి చేప్పే అలంకారాన్ని ఏమంటారు?**
   ఎ) అతిశయోక్తి బి) అర్థాంతర న్యాసం సి) విశేషోక్తి డి) అ ప్రస్తుత ప్రశంస
6. **వస్తువుల గుణవిశేషాలను సహజ సిద్ధంగా చెప్పే అలంకారం ఏది?**
   ఎ) ఉత్ప్రేక్ష బి) అతిశయోక్తి సి) స్వభావోక్తి డి) రూపకం
7. **'మనసుభద్ర మనసుభద్రమయ్యె' – ఇది ఏ అలంకారం?**
   ఎ) వృత్యను ప్రాసం బి) ముక్త పదగ్రస్థం సి) ఛేకానుప్రాసం డి) యమకం
8. **'రక్షా దక్ష.. విపక్ష శక్షా' – ఇది ఏ అలంకారం?**
   ఎ) ఛేకానుప్రాసం బి) వృత్యనుప్రాసం సి) లాటానుప్రాసం డి) ముక్త పదగ్రస్థం
9. **శ్రీనాథు వర్ణంచు జిహ్వ జిహ్వ – ఇది ఏ అలంకారం?**
   ఎ) వృత్యనుప్రాసం బి) యమకం సి) లాటానుప్రాసం డి) ఛేకాను ప్రాసం
10. **అనే కార్థాలకు ఆశ్రయమైన అలంకారం ఏది?**
    ఎ) రూపకం బి) శ్లేష సి) ఉత్ప్రేక్ష డి) దృష్టాంతం
11. **ఉపమేయమందు ఉపమాన ధర్మాన్ని ఆరోపించి వర్ణించే అలంకారం ఏది?**
    ఎ) ఉపమ బి) ఉత్ప్రేక్ష సి) రూపకం డి) అతిశయోక్తి
12. **'సముద్రునకు సాటి సముద్రుడే' – ఇందులో ఉన్న అలంకారం ఏది?**
    ఎ) అతిశయోక్తి బి) అనన్వయం సి) రూపకం డి) ఉత్ప్రేక్ష
13. **పూర్వపూర్వాల కంటే ఉత్తరోత్తరాలు శ్రేష్ఠమని వర్ణించే అలంకారం ఏది?**
    ఎ) దృష్టాంతం బి) విశేషోక్తి సి) సారాలంకారం డి) సమాసోక్తి
14. **ఓ రాజా! నీవే కీర్తిమంతుడవు. చంద్రుడే కాంతిమంతుడు. – ఇందులో ఉన్న అలంకారం ఏది?**
    ఎ) నిదర్శనం బి) దృష్టాంతం సి) ప్రతీపం డి) నిదర్శనం

**15. రెండేసి అక్షరాలు అర్థ భేదంతో వెంటవెంటనే రావడాన్ని ఏ అలంకారం అంటారు?**

ఎ) వృత్త్యను ప్రాసం  బి) లాటాను ప్రాసం  సి) ఛేకాను ప్రాసం  డి) యమకం

**జవాబులు**

1. బి  2. సి  3. బి  4. డి  5. బి  6. సి  7. డి  8. బి  9. సి  10. బి
11. సి  12. బి  13. సి  14. బి  15. సి